




Truth of News

RNI NO : APTEL/25/A0239

# సూర్య వాస్తవం

http://www.suryavastavam.in

చీఫ్ ఎడిటర్ : మొఘల్ ఇర్షాద్ బేగ్



IRS PUBLICATIONS

irspublications12@gmail.com



సంపుటి: 01 | చిత్తూరు | సంచిక : 68 | శుక్రవారం 01 ఆగస్టు 2025 | పేజీలు : 8 | వెల రూ.6.50

Circulated from Hyderabad, Vishakapatnam, Rajahmundry, Vijayawada, Guntur, Nellore, Tirupati, Anantapuram, kadapa, kurnool, Warangal, Karimnagar, Nalgonda, Chennai, Bengalore, Mumbai, New Delhi




## భారత్-రష్యాతో ఏ ఒప్పందం చేసుకున్నా సంబంధం లేదు

- ట్రంప్ ఆసక్తికర వ్యాఖ్యలు
- ట్రూత్ సోషల్ వేదికగా భారత్, రష్యా వాణిజ్య సంబంధాలపై ట్రంప్ స్పందన
- భారత్, రష్యా వారి ఆర్థిక వ్యవస్థను మరింత పతనం చేసుకుంటున్నాయన్న ట్రంప్
- దిమిత్రీ ఇంకా అధ్యక్షుడ్నని అనుకుంటున్నారని ఆగ్రహం

2లో

### అమెరికా సుంకాలపై

## దద్దరిల్లిన ఉభయసభలు

- అనైతిక ఓటర్ల సవరణలపైనా ఆగ్రహజ్వాల
- ప్రధాని మోడీ సమాధానం కోసం పట్టు
- ఇండియా బ్లాక్ నిరసన

న్యూఢిల్లీ – సూర్య వాస్తవం, జూలై 31

అమెరికా అధ్యక్షులు డొనాల్డ్ ట్రంప్ సుంకాల బాదుడు, ఆంక్షల మోతలకు, బీహార్‌లో అప్రజాస్వామికంగా కొనసాగిస్తున్న ఓటర్ల జాబితా ప్రత్యేక సమగ్ర సవరణ (ఎస్ఐఆర్) ప్రక్రియకు వ్యతిరేకంగా పార్లమెంటు ఉభయసభల్లోనూ, వెలుపల ప్రతిపక్షాల సభ్యులు ఆందోళన చేపట్టారు. సుంకాల పెంపు, ఎస్ఐఆర్‌పై




- మిగతా 2లో..

### రూ. 1,000 కోట్ల నిధితో

## కర్ణాటక క్వాంటం మిషన్

- 'క్వాంటమ్ ఇండియా బెంగళూరు' మొదటి ఎడిషన్ సమ్మిట్‌ను ప్రారంభించిన ముఖ్యమంత్రి సిద్ధరామయ్య

బెంగళూరు– సూర్య వాస్తవం, జూలై 31

కర్ణాటకలో 20 బిలియన్ డాలర్ల క్వాంటం ఆర్థిక వ్యవస్థను నిర్మించడానికి రూ. 1,000 కోట్ల నిధితో కర్ణాటక క్వాంటం మిషన్ ను ముఖ్యమంత్రి




సిద్ధరామయ్య గురువారం ప్రకటించారు. ఇది కర్ణాటక క్వాంటం విజన్ 2035లో భాగం అవుతుంది. కర్ణాటక సైన్స్ అండ్ టెక్నాలజీ ప్రమోషన్ సొసైటీ, కర్ణాటక

- మిగతా 2లో..



## దేశ ఆర్థికవ్యవస్థను నాశనం చేసిన బీజేపీ

- లోక్‌సభ ప్రతిపక్ష నేత రాహుల్ గాంధీ

న్యూఢిల్లీ – సూర్య వాస్తవం, జూలై 31

భారతదేశ ఆర్థిక వ్యవస్థ నిర్జీవ స్థితిలో ఉందని ప్రధాని మోడీ, ఆర్థికమంత్రి నిర్మలా సీతారామన్ మినహా అందరికీ తెలుసునని

2లో

- ప్రకాశం జిల్లా వీరాయపాలెంలో ప్రారంభం
- పండుగ వాతావరణంలో నిర్వహించాలి
- వీడియో కాన్ఫరెన్స్‌లో సిఎం చంద్రబాబు
- బొప్పాయి ధరలను సమీక్షించాలని సిఎం ఆదేశం

# రేపు 'అన్నదాతా.. సుఖీభవ'

అమరావతి– సూర్య వాస్తవం, జూలై 31

సూపర్ సిక్స్ హామీల్లో ఒకటైన అన్నదాతా ..సుఖీభవ పథకం రేపు (ఆగస్టు 2,శనివారం) అమలులోకి రానుంది. పండగ వాతావరణంలో ఈ పథకాన్ని అమలు చేయాలని ముఖ్యమంత్రి చంద్రబాబునాయుడు అధికారులను ఆదేశించారు. రాష్ట్ర సచివాలయంలో వ్యవసాయ శాఖ ఉన్నతాధికారులు, జిల్లాల కలెక్టర్లతో గురువారం ఆయన వీడియో కాన్ఫరెన్స్ నిర్వహించారు. ఈ సందర్భంగా మాట్లాడుతూ ప్రకాశం జిల్లా దర్శి మండలం వీరాయపాలెంలో ఈ పథకాన్ని ప్రారంభించనున్నట్లు చెప్పారు.రైతులకు హామీ ఇచ్చినట్లుగానే అన్నదాత సుఖీభవ పథకాన్ని అమలు చేస్తున్నట్లు చెప్పారు. గ్రామ సచివాలయం నుంచి మండల కేంద్రాలు, నియోజకవర్గ కేంద్రాల వరకు ఈ కార్యక్రమాన్ని ప్రతిష్టాత్మకంగా నిర్వహించాలన్నారు.



ఆగస్టు ఒకటవ తేదే మనమిత్ర వాట్సాప్ గవర్నెన్స్ నుంచి రైతుల ఫోన్‌లకు సందేశాలు వెళ్లాలని, రైతులు వారి బ్యాంక్ ఖాతాలను యాక్టివేట్ చేసుకునేలా అవగాహన కల్పించాలని సూచించారు. రాష్ట్ర వ్యాప్తంగా 46,85,838 మంది రైతులు లబ్ధిపొందుతారని, మొదటి విడతలో రాష్ట్ర వాటా ఒక్కొక్కరికీ రూ.5వేలు కేంద్రం వాటా 2 వేలు చొప్పున మొత్తం ఏడు వేల రూపాయలు జమ అవుతాయని అన్నారు. రెండవ విడతలో 7 వేలు, మూడవ విడతలో ఆరు వేల రూపాయలు జమ చేస్తున్నట్లు తెలిపారు. రైతులకు నిధులే కాదు, నీళ్లు ఇస్తున్నామని చెప్పారు. బొప్పాయి ధర తగ్గిందని కథనాలు వస్తున్నాయని, వాటిపైన సమీక్ష చేసి రైతులకు న్యాయం చేయాలని అధికారులను ఆదేశించారు. ఎరువుల విషయంలో కలెక్టర్లు బాధ్యతగా వ్యవహరించాలని, ఎక్కడా కొరత లేకుండా చూడాలన్నారు. శ్రీశైలం ప్రాజెక్టుకు ఎగువ నుంచి వరద కొనసాగుతోందని, గండికోట, బ్రహ్మం సాగర్, సోమశిల, కండలేరు

- మిగతా 2లో..



## ప్రకాశం బ్యారేజీకి వరద ఉధృతి

- 2.65 లక్షల క్యూసెక్కులు దిగువకు విడుదల

గుంటూరు – సూర్య వాస్తవం, జూలై 31

శ్రీశైలం నుంచి నాగార్జున సాగర్‌కు భారీ వరద ప్రవాహం కొనసాగుతోంది. శ్రీశైలం నుంచి 3,18,434 క్యూసెక్కులు దిగువ నాగార్జున

2లో

## సింగపూర్ పర్యటన విజయవంతం

- సింగపూర్ పర్యటన ముగించుకుని రాష్ట్రానికి తిరిగి వచ్చిన మంత్రి లోకేశ్
- సచివాలయంలో మీడియా సమావేశం
- మొత్తం రూ.45 వేల కోట్ల విలువైన పెట్టుబడులకు ఒప్పందాలు కుదిరాయని వెల్లడ

అమరావతి – సూర్య వాస్తవం, జూలై 31

సింగపూర్ పర్యటన అనంతరం రాష్ట్రానికి తిరిగి వచ్చిన ఆంధ్రప్రదేశ్ ఐటీ, పరిశ్రమల శాఖల మంత్రి నారా లోకేశ్ గురువారం నాడు రాష్ట్ర సచివాలయంలో మీడియాతో మాట్లాడుతూ తమ సింగపూర్ పర్యటన అత్యంత విజయవంతమైందని ప్రకటించారు. మొత్తం రూ.45 వేల కోట్ల విలువైన పెట్టుబడులకు ఒప్పందాలు కుదిరాయని ఆయన



వెల్లడించారు. ముఖ్యమంత్రి చంద్రబాబు రాష్ట్ర అభివృద్ధిని వేగవంతం చేయడానికి అన్ని ప్రయత్నాలు చేస్తున్నారని, అందులో భాగంగానే ఈ ప్రత్యేక పర్యటన జరిగిందని లోకేశ్ వివరించారు. ఈ పర్యటనలో తమ విధానం గురించి మాట్లాడుతూ, "మేము ఎంవోయూలు కుదుర్చుకోవడం లేదు. ఒప్పందాల్ని నేరుగా

- మిగతా 2లో..

## తక్కువ ధరకే భూములు అప్పగిస్తే తప్పేంటి ?

- ఇటువంటి నిర్ణయాలతోనే అభివృద్ధి
- విలేకరులతో లోకేష్
- సింగపూర్ 45వేల కోట్ల పెట్టుబడులు పెట్టనుందని వెల్లడి



2లో

సూర్య వాస్తవం దినపత్రికలోని మరిన్ని వార్తల కోసం సంప్రదించండి

### పరామర్శల పేరుతో

## జగన్ బలప్రదర్శనలు

- జగన్ నెల్లూరు పర్యటనపై హోంమంత్రి అనిత స్పందన
- బంగారుపాళ్యం వీడియోలను నెల్లూరు పర్యటన వీడియోలుగా చూపిస్తున్నారని ఆరోపణ

- మిగతా 3లో..



## జగన్ పర్యటనలో ఉద్రిక్తత

- బారికేడ్లు, ముళ్లకంచెలు, రహదారులపై గోతులు
- నగరాన్ని దిగ్బంధించిన పోలీసులు
- ఆంక్షలు పెట్టినా తరలివచ్చిన అభిమానులు, కార్యకర్తలు పోలీసుల లాఠీఛార్జ్



నెల్లూరు – సూర్య వాస్తవం, జూలై 31

మాజీ ముఖ్యమంత్రి వైఎస్ జగన్‌మోహన్‌రెడ్డి నెల్లూరు పర్యటన ఉద్రికత్తల నడుమ సాగింది. ఆంక్షల వలయంలో నగరాన్ని దిగ్బంధించారు.

- మిగతా 2లో..

# రేపు 'అన్నదాతా.. సుఖీభవ'

(మొదటిపేజీ తరువాయి)

ప్రాజెక్టులను వంద శాతం నీటితో నింపాలన్నారు. రిజర్వాయర్లలో ఎంత నీరు ఉందనే సమాచారం ఉండాలని, నీటి నిర్వహణను పకడ్బందీగా అమలు చేయాలన్నారు. దేశంపై అమెరికా 25 శాతం సుంకాలు విధించిందని, వ్యవసాయ ఉత్పత్తుల ఎగుమతుల్ని దృష్టిలో ఉంచుకుని ముందు జాగ్రత్తలు తీసుకోవాలన్నారు. అన్నదాత సుఖీభవ కార్యక్రమంలో ఎమ్మెల్యేలు, ఎంపీలు పాల్గొనాలని సూచించారు. ఇప్పటి వరకూ రైతులకు ప్రభుత్వం అందించిన సాయం, ఇతర వివరాలతో కరపత్రాలు రూపొందించి క్షేత్ర స్థాయిలో పంపిణీ చేయాలని కలెక్టర్లకు సూచించారు. అన్నదాత సుఖీభవ పథకంలో 59,750 గ్రీవెన్స్ నమోదవగా, వీటిలో 58,464 గ్రీవెన్స్‌ను పరిష్కరించినట్లు చెప్పారు. సందేహాల నివృత్తి కోసం 155251 టోల్ ఫ్రీ నంబరు అందుబాటులో ఉంచామని ముఖ్యమంత్రికి అధికారులు వివరిచారు.

# దేశ ఆర్థికవ్యవస్థను నాశనం చేసిన బీజేపీ

(మొదటిపేజీ తరువాయి)

లోక్‌సభ ప్రతిపక్ష నేత రాహుల్ గాంధీ గురువారం వ్యాఖ్యానించారు. దేశ ఆర్థిక వ్యవస్థను బిజెపి నాశనం చేసిందని ధ్వజమెత్తారు. భారత ఆర్థిక వ్యవస్థపై ట్రంప్ విమర్శ గురించి పార్లమెంట్ ఎదుట మీడియా అడిగిన ప్రశ్నకు ఆయన పైవిధంగా స్పందించారు. అవును, ట్రంప్ చెప్పింది వాస్తవమేనని, ప్రధాని మరియు ఆర్థిక మంత్రికి తప్ప అందరికీ ఈవిషయం తెలుసునని అన్నారు. ట్రంప్ వాస్తవాన్ని వెల్లడించినందుకు సంతోషిస్తున్నానని అన్నారు. ఇందులో ఆశ్చర్యం లేదని, అదానీకి సహాయం అందించడం కోసం బిజెపి ఆర్థిక వ్యవస్థను నాశనం చేసిందని అన్నారు. అమెరికాతో భారత్ వాణిజ్య ఒప్పందం కుదుర్చుకుంటుందని, ఆవిషయాన్ని ట్రంప్ స్పష్టం చేస్తారని, ట్రంప్ చెప్పినట్లు ప్రధాని మోడీ చేస్తారని అన్నారు. భారతదేశ దిగుమతులపై 25శాతం సుంకం విధిస్తున్నట్లు ప్రకటించిన తర్వాత, భారత్ మరియు రష్యాల ఆర్థిక వ్యవస్థలు నిర్జీవమైనవని అమెరికా అధ్యక్షులు ప్రకటించిన సంగతి తెలిసిందే.

# ప్రకాశం బ్యారేజీకి వరద ఉధృతి

(మొదటిపేజీ తరువాయి)

సాగర్‌కు విడుదల చేస్తున్నారు. సాగర్ 26 క్రస్టు గేట్లను ఎత్తి 2,43,829 క్యూసెక్కుల నీటిని దిగువకు విడుదల చేస్తున్నారు. సాగర్ జలాశయం గరిష్ట నీటి నిల్వ 312 టిఎంసిలు కాగా గురువారం రాత్రి 8 గంటలకు 297.72 టిఎంసిలుగా నమోదైంది. సాగర్ నుంచి పులిచింతలకు 2,09,404 క్యూసెక్కుల నీరు వస్తోంది. అదే స్థాయిలో దిగువకు విడుదల చేస్తున్నారు. దీంతో ప్రకాశం బ్యారేజీకి వరద తీవ్రత కొనసాగుతోంది. ప్రకాశం బ్యారేజీకి 2,65,909 క్యూసెక్కుల నీరు వస్తుండగా వచ్చిన నీటిని వచ్చినట్టు విడుదల చేస్తున్నారు. ప్రకాశం బ్యారేజీ అన్ని గేట్లను ఐదు అడుగుల మేరకు ఎత్తి వరద నీటిని సముద్రంలోకి విడుదల చేస్తున్నారు. పల్నాడు జిల్లా దాచేపల్లి నుంచి బాపట్ల జిల్లా రేపల్లే వరకు కృష్ణా తీర ప్రాంత గ్రామాల్లోని పొలాల్లోకి నీరు ప్రవేశించింది. సాయంత్రానికి వరద ప్రవాహం కొంత మేరకు తగ్గుముఖం పట్టడం వల్ల అధికారులు ఊపిరిపీల్చుకున్నారు.

**తగ్గిన గోదావరి వరద**

వారం రోజులుగా పెరుగుతూ.. తగ్గుతూ వచ్చిన గోదావరి వరద ఎట్టకేలకు తగ్గుముఖం పట్టింది. గురువారం నాడు భద్రాచలంలో గోదావరి నీటిమట్టం 27 అడుగులకు చేరుకొని క్రమంగా తగ్గుతోంది. వరద తగ్గినా కుక్కునూరు-దాచారం మధ్య గుండేటి వాగుపై కాజ్‌వే ముంపు నుండి బయటపడలేదు. వేలేరుపాడు మండలంలో కొయిదా వెళ్లే మార్గంలో యడవల్లి వద్ద ఎద్దు వాగు కాజ్‌వేపై ఉన్న వరద తగ్గకపోవడంతో రాకపోకలకు అంతరాయం ఏర్పడింది. రాకపోకలకు మరో రెండు రోజులు పట్టే అవకాశం ఉందని అధికారులు తెలిపారు.

# తక్కువ ధరకే భూములు అప్పగిస్తే తప్పేంటి ?

**అమరావతి - సూర్య వాస్తవం, జూలై 31**

పరిశ్రమలకు,పెట్టుబడీదారులకు అతి తక్కువ ధరకే భూమలు అప్పగిస్తే తప్పేమిటని విద్యాశాఖ మంత్రి నారా లోకేష్ ప్రశ్నించారు. సింగపూర్ పర్యటనపై ఉండవల్లిలోని తన నివాసంలో గురువారం ఆయన విలేకరులతో మాట్లాడారు. ఈ సందర్భంగా విజయవాడ నగరం నడ్డిబొడ్డున లులూ మాల్‌కు రాష్ట్రప్రభుత్వం కేటాయించిన భూములపై వ్యక్తమవుతున్న అభ్యంతరాల గురించి విలేకరులు ప్రశ్నించగా 'అభివృద్ధికి అభ్యంతరం తెలిపే వారు మాట్లాడుతూనే ఉంటారు' అని అన్నారు. విజయవాడలో జనాభా ఎక్కువ ఉందని, ఉపయోగం లేని భూములను అప్పగిస్తే తప్పేంటని లోకేష్ ప్రశ్నించారు. ఇటువంటి నిర్ణయాలు తీసుకుంటునే అభివృద్ధి జరుగుతుందన్నారు పరిశ్రమలకు అతి తక్కువ ధరకు భూములు అప్పగించాలన్నది ప్రధాన మంత్రి నరేంద్రమోడీ నుంచే నేర్చుకున్నట్లు చెప్పారు. మోడీ గుజరాత్ ముఖ్యమంత్రిగా ఉన్న సమయంలో అతి తక్కువ ధరలకే పరిశ్రమలకు భూములు కేటాయించారని, తాము కూడా అదే విధానాన్ని అనుసరిస్తున్నామని చెప్పారు టిసిఎస్‌కు ఎకరా 99పైసలు చొప్పున 25 ఎకరాలు కేటాయించామని, ఏ రాష్ట్రప్రభుత్వం కూడా ఇంత తక్కువ ధరకు భూములు ఇవ్వలేదన్నారు. సింగపూర్ పర్యటన గురించి మాట్లాడుతూ ముఖ్యమంత్రి చంద్రబాబు నాయుడు నేతృత్వంలో 4 రోజుల పాటు జరిగిన పర్యటన విజయవంతమైందన్నారు. యువతకు 20 లక్షల ఉద్యోగాలు కల్పించాలనదే రాష్ట్రప్రభుత్వం లక్ష్యమని, పట్టుదలతో కూటమి ప్రభుత్వం పనిచేస్తోందన్నారు. రాబోయే ఐదేళ్లల్లో గవర్నమెంట్ ఆఫ్ సింగపూర్ ఇన్వెస్టిమెంట్ కార్పొరేషన్ సింగపూర్ సావరిన్ ఫండ్ ద్వారా రాష్ట్రంలో రూ.45వేల కోట్ల పెట్టుబడులు పెట్టెందుకు ఒప్పందం కుదుర్చుకున్నట్లు చెప్పారు. ఇది యువతకు గుడ న్యూస్ అని, మాజీముఖ్యమంత్రి వైఎస్ జగన్‌మోహన్ రెడ్డికి బ్యాడ్ న్యూస్ అని వ్యాఖ్యానించారు. గత ప్రభుత్వం ఏకపక్షంగా ఒప్పందాలను రద్దు చేసి సింగపూర్ కంపెనీలను తరిమివేశారని విమర్శించారు. రాష్ట్రంలో పెట్టుబడులు పెట్టొద్దని మాజీమంత్రి పెద్దిరెడ్డి రామచంద్రారెడ్డి కంపెనీకి చెందిన మురళీకృష్ణ అనే వ్యక్తి సింగపూర్ ప్రభుత్వానికి మెయిల్ పంపారని వెల్లడించారు.దేశంలో అతిపెద్ద డెటా సెంటర్ విశాఖకు రాబోతుందన్నారు.

**రాజకీయ ప్రయోజనాల కోసమే బనకచర్ల రాద్ధాంతం**

రాజకీయ ప్రయోజనాల కోసమే బనకచర్లపై తెలంగాణ నేతలు ఆరోపణలు చేస్తున్నారని లోకేష్ అన్నారు. సముద్రంలోకి వెళ్లే మిగులు జలాలను తాము ఉపయోగించుకుంటే తప్పేంటని విలేకరులు అడిగిన పలు ప్రశ్నలకు సమాధానం చెప్పారు. మిగులు జలాలను రాయలసీమకు తీసుకెళ్తే వారికి ఇబ్బంది ఎందుకని ప్రశ్నించారు. రెగ్యులేటరీ కమిటీ అనుమతి లేకుండానే కాళేశ్వరం ప్రాజెక్టు ఎలా కట్టారని నిలదీశారు. కొందరు రాజకీయ స్వార్థం కోసం ప్రాంతీయ విద్వేషాలు రెచ్చగొట్టి తెలుగువారి మధ్య చిచ్చుపెట్టేందుకు ప్రయత్నిస్తున్నారని విమర్శించారు. బనచకర్ల ప్రాజెక్టు ప్రతిపాదించింది ఎపి భూభాగంపైనే అని, తెలంగాణకు ఒక నీతి, ఆంధ్రకు ఒక నీతా? తాము తెలంగాణ నీళ్లు తీసుకుంటున్నామా? అని ప్రశ్నించారు. బనకచర్లపై పూర్తిస్థాయి చర్చ జరగాలని కోరారు. ప్రతి ఏటా సముద్రంలోకి వందల టిఎంసిల నీరు వృద్ధాగా వెళ్తోందని, మిగులు జలాలు ఉన్నపుడే లిఫ్ట్ చేస్తామన్నారు.

## అమెరికా సుంకాలపై
# దద్దరిల్లిన ఉభయసభలు

(మొదటిపేజీ తరువాయి)

ప్రధానమంత్రి నరేంద్ర మోడీ సమాధానం చెపాలిందేనంటూ పట్టుబట్టారు. దీంతో ఉభయ సభల్లోనూ వాయిదాల పర్వం కొనసాగింది. ప్రతిపక్షాల ఆందోళన మధ్యే కేంద్ర వాణిజ్య శాఖ మంత్రి పియూష్ గోయల్ పార్లమెంట్‌లో ట్రంప్ సుంకాలపై ప్రకటన చేశారు. దీనిపై అధ్యయనం చేస్తున్నామన్నారు. అయితే మంత్రి స్పందన పట్ల ప్రతిపక్షాలు తీవ్ర అసంతృప్తి వ్యక్తం చేశారు. మోడీకి అత్యంత సన్నిహితుడిగా బిజెపి నేతలు గొప్పలు చెప్పుకునే ట్రంప్ పదేపదే భారత్‌కు వ్యతిరేకంగా ప్రకటనలు చేస్తున్నా..ఆయన గారి 'ఆప్త మిత్రుడు' (మోడీ) నోరు మెదపరేం? అంటూ నిలదీశారు. లోక్‌సభలో గురువారం స్పీకర్ ఓం బిర్లా ప్రశ్నోత్తరాలు నిర్వహించేందుకు ప్రయత్నించగా.. ప్రతిపక్ష సభ్యులు ప్లకార్డులు చేబూని వెల్‌లోకి దూసుకెళ్లి ఆందోళన చేపట్టారు. బీహార్ ఎస్ఐఆర్‌ను వెనక్కి తీసుకోవాలని నినాదాలు హోరెత్తించారు. దీంతో సభలో తీవ్ర గందరగోళం నెలకొంది. ఈ నేపథ్యంలో లోక్‌సభ ప్రారంభమైన ఆరు నిమిషాల్లోనే మధ్యాహ్నం 2 గంటలకు వాయిదా పడింది. తిరిగి ప్రారంభమైన సభలో అదే పరిస్థితి కొనసాగడంతో సభ మళ్లీ సాయంత్రం 4 గంటలకు వాయిదా పడింది. తిరిగి ప్రారంభమైన సభలో ప్రతిపక్షాల ఆందోళన మధ్యనే అమెరికా సుంకాలపై కేంద్ర వాణిజ్య శాఖ మంత్రి పియూష్ గోయల్ ప్రకటన చేశారు. అనంతరం తొమ్మిది నిమిషాల్లోనే సభ శు క్రవారానికి వాయిదా పడింది. రాజ్యసభలోనూ వాయిదాల పర్వం కొనసాగింది. రాజ్యసభలో డిప్యూటీ చైర్మన్ హరివంశ్ నారాయణ్ జీరో అవర్‌ను కొనసాగించేందుకు ప్రయత్నించగా ప్రతిపక్షాల నేతలు ఆందోళన చేపట్టారు. సభ మధ్యాహ్నం 12 గంటలకు వాయిదా పడింది. తిరిగి ప్రారంభమైన సభలో ఇదే పరిస్థితి కొనసాగితే నిమిషాల్లోనే సభ మధ్యాహ్నం 2 గంట లకు వాయిదా పడింది. తిరిగి సభ ప్రారంభం కాగా సభలో ప్యానల్ డిప్యూటీ చైర్మన్‌గా సస్మిత్ పాత్ర వ్యవహరించారు. సభలో ప్రతిపక్షాల ఆందోళన సభ ఆరు నిమిషాల్లోనే సాయంత్రం 4.30 గంటలకు వాయిదా పడింది. తిరిగి ప్రారంభమైన సభను డిప్యూటీ చైర్మన్ హరివంశ్ నారాయణ్ సింగ్ నిర్వహించారు. అమెరికా విధించిన సుంకాలపై కేంద్ర వాణిజ్య శాఖ మంత్రి పియూష్ గోయల్ ప్రకటన చేశారు. అనంతరం సభ శుక్రవారానికి వాయిదా పడింది.

**సుంకాలపై గోయల్ స్పందన ఇలా..**

కేంద్ర మంత్రి పియూష్ గోయల్ మాట్లాడుతూ ఇండియాపై సుంకాలను పెంచుతూ అమెరికా ఉత్తర్వులు జారీ చేసిందన్నారు. దీనిపై ఇరుదేశాల మధ్య చర్చలు జరుగుతున్నాయని, దేశ ప్రయోజనాలు పరిరక్షించేందుకు ప్రభుత్వం కృషి చేస్తోందని తెలిపారు. అమెరికా నుండి దిగుమతులపై 10-15 శాతం సుంకాల గురించి చర్చ జరిగిందన్నారు.

## రూ. 1,000 కోట్ల నిధితో
# కర్ణాటక క్వాంటం మిషన్

(మొదటిపేజీ తరువాయి)

ప్రభుత్వ సైన్స్ అండ్ టెక్నాలజీ విభాగం మరియు ఐఐఎస్ఎస్ క్వాంటం టెక్నాలజీ ఇనిషియేటివ్ సహకారంతోగురువారం బెంగళూరులో నిర్వహించిన 'క్వాంటమ్ ఇండియా బెంగళూరు' సమ్మిట్ మొదటి ఎడిషన్ ప్రారంభోత్సవంలో ముఖ్యమంత్రి సిద్ధ రామయ్య ప్రసంగించారు. "ప్రపంచం 2025ని అంతర్జాతీయ క్వాంటం సంవత్సరంగా జరుప ుకుంటున్న తరుణంలో, కర్ణాటక క్వాంటం విజన్ 2035ని ప్రకటించడానికి నేను గర్వపడుతున్నాను. 2035 నాటికి, 10,000 అధిక నైపుణ్యం కలిగిన ఉద్యోగాలను సృష్టించడం మరియు కర్ణాటకను ఆసియా క్వాంటం రాజధానిగా స్థాపించడం మా లక్ష్యం" అని ఆయన అన్నారు. దేశంలో మొట్టమొదటి క్వాంటం కంప్యూటింగ్‌ను అభివృద్ధి చేసి, మొదటి క్వాంటం కంప్యూటింగ్ సమావేశాన్ని నిర్వహించిన రాష్ట్రం కర్ణాటక. ఈ వారసత్వాన్ని ముందుకు తీసుకెళ్లడానికి మేము కట్టుబడి ఉన్నాము.

కర్ణాటక శాస్త్ర, సాంకేతిక, ఆవిష్కరణలకు నిలయం అని ఆయన అన్నారు. ఈ రంగంలో పాల్గొన్న సంస్థలకు మా ప్రభుత్వం పూర్తి సహకారం, మద్దతును అందిస్తుందని ఆయన అన్నారు.కర్ణాటక క్వాంటం మిషన్ పరిశోధన మరియు అభివృద్ధి, నైపుణ్యాలు, మౌలిక సదుపాయాలు మరియు స్టార్టప్‌లను ప్రోత్సహిస్తుందని ముఖ్యమంత్రి అన్నారు. "క్వాంటం టెక్నాలజీ టాస్క్ ఫోర్స్ విధాన మార్గదర్శ కత్వాన్ని అందిస్తే, క్వాంటం పార్కులు, తయారీ జోన్లు మరియు క్యూ-సిటీ ఆవిష్కరణలను పెంపొందిస్తాయి" అని సిద్ధరామయ్య అన్నారు. సమాచార సాంకేతికత బెంగళూరును ప్రపంచ నాయకుడిగా మార్చినట్లే, కర్ణాటక ఇంటిగ్రేటెడ్ క్వాంటం హబ్ లేదా క్యూ-సిటీ భారతదేశాన్ని ప్రపంచ నాయకుడిగా మారుస్తుందని ఆయన విశ్వాసం వ్యక్తం చేశారు.

కర్ణాటక క్వాంటం వ్యూహం ఐదు కీలక స్తంభాలపై నిర్మించబడిందని ముఖ్యమంత్రి వివరించారు: ప్రతిభ అభివృద్ధి, పరిశోధన మరియు అభివృద్ధి, మౌలిక సదుపాయాల సృష్టి, పరిశ్రమ మద్దతు మరియు ప్రపంచ భాగస్వామ్యాలు. ప్రతిభ అభివృద్ధిని సాధించ డానికి, కర్ణాటక 20 కి పైగా కళాశాలల్లో క్వాంటం నైపుణ్య కార్యక్రమాలను ప్రవేశపెడుతుందని మరియు ప్రతి సంవత్సరం 150 పీహెచ్‌డీ ఫెలోషిప్‌లకు మద్దతు ఇస్తుందని సిద్ధరామయ్య అన్నారు.

1000-క్విట్ ప్రాసెసర్‌లతో సహా అత్యాధునిక క్వాంటం వ్యవస్థలను అభివృద్ధి చేయడం మరియు ఆరోగ్య సంరక్షణ, రక్షణ మరియు సైబర్ భద్రతలో పైలట్ వాస్తవ-ప్రపంచ అనువర్తనాలను అభివృద్ధి చేయడం రాష్ట్రం లక్ష్యంగా పెట్టుకుందని ఆయన అన్నారు. మౌలిక సదుపాయాల విషయానికొస్తే, కర్ణాటకలో భారతదేశంలోనే మొట్టమొదటి క్వాంటం హార్డ్‌వేర్ పార్క్, నాలుగు ఇన్నోవేషన్ జోన్‌లు మరియు క్వాంటం కాంపోనెంట్ల దేశీయ ఉత్పత్తిని పెంచడానికి ఒక ప్రత్యేక ఫ్యాబ్ లైన్‌ను ఏర్పాటు చేయనున్నట్లు ముఖ్యమంత్రి తెలిపారు.

# సింగపూర్ పర్యటన విజయవంతం

(మొదటిపేజీ తరువాయి)

అమలు చేసే దశకు తీసుకొస్తున్నాం" అని స్పష్టం చేశారు. పెట్టుబడుల కోసం ఆర్సెలర్ మిట్టల్ కంపెనీని జూమ్‌కాల్ ద్వారా స్వయంగా ఆహ్వానించామని, దేశంలోనే అతిపెద్ద స్టీల్‌ప్లాంట్, డేటా సెంటర్లను ఆంధ్రప్రదేశ్‌లో ఏర్పాటు చేయబోతున్నామని తెలిపారు.

"2019 నుంచి 2024 మధ్య జగన్ పాలనలో ఏపీ బ్రాండ్ పూర్తిగా దెబ్బతిన్న పరిస్థితి ఉంది. అమరావతిని కలిసి అభివృద్ధి చేద్దామని సింగపూర్ ప్రభుత్వమే ముందుకు వచ్చింది. కానీ, అప్పటి ప్రభుత్వం సింగపూర్‌తో ఉన్న ఒప్పందాల్ని నిర్లక్ష్యంగా రద్దు చేసింది. పారదర్శకతకు పేరుగాంచిన దేశమైన సింగపూర్‌పై అవినీతి ఆరోపణలు మోపారు. అమర్‌రాజా, లులు వంటి కంపెనీలను రాష్ట్రం నుంచి వెళ్ళగొట్టారు" అని లోకేశ్ గత ప్రభుత్వ తీరును ఎండగట్టారు. "అయినా ఏపీకి అదృష్టంగా చంద్రబాబు గారు ఉన్నారు. కర్ణాటకకు బెంగళూరు, తమిళనాడుకు చెన్నై ఎలాగో... ఏపీలో ఐటీ రంగ అభివృద్ధికి విశాఖపట్నంను కేంద్రంగా తీర్చిదిద్దాలని నిర్ణయం తీసుకున్నాం" అని ఆయన పునరుద్ఘాటించారు. టీసీఎస్‌కు భూ కేటాయింపులపై విలేకరులు అడిగిన ప్రశ్నకు లోకేశ్ స్పందిస్తూ, "టీసీఎస్‌కు ఎకరానికి కేవలం రూ.99 పైసలకే భూమిని కేటాయించాం. ఏ రాష్ట్రం చేయనంతగా మేము ఈ నిర్ణయం తీసుకున్నాం. వైసీపీ నేతలు దీనిపై కోర్టుకెళ్లారు. ఇదే ధరకు మా సొంత కంపెనీ అయిన హెరిటేజ్‌కైనా ఇవ్వలేదు. ఉద్యోగాలు వస్తాయని భావించి టీసీఎస్‌కు ఇచ్చాం. ఇందులో తప్పేం ఉంది?" అని ప్రశ్నించారు. "వైసీపీ తీసుకొచ్చిన పెట్టుబడులకంటే మేము 14 నెలల్లోనే ఎక్కువ పెట్టుబడులు రప్పించాం. ఇది మా పాలనకి నిదర్శనం" అని లోకేశ్ అన్నారు. రాష్ట్రంలో పెట్టుబడులు రాకుండా వైసీపీ కుట్ర చేస్తోందని ఆయన ఆరోపించారు. "ఏపీలో పెట్టుబడులు రాకుండా చేయాలనే ఉద్దేశంతో మురళీకృష్ణ అనే వ్యక్తి సింగపూర్ అధికారులకు ఈమెయిల్ పంపారు. 'రేపో మాపో ప్రభుత్వం మారిపోతుంది' అని అందులో పేర్కొన్నారు. అతడికి వైసీపీ నేతలతో సంబంధాలున్నాయని సమాచారం ఉంది" అని లోకేశ్ పేర్కొన్నారు."ఇక తమిళనాడులో పెట్టుబడుల కోసం డీఎంకే, ఏఐడీఎంకే కలిసి పనిచేస్తే, ఏపీలో మాత్రం వైసీపీ నేతలు కంపెనీలకు లేఖలు రాస్తున్నారు. ఇలా లేఖలు రాస్తే పెట్టుబడిదారులు ఎలా ముందుకు వస్తారు? చివరికి నష్టపోయేది తెలుగువారే కదా" అని మంత్రి లోకేశ్ ఆవేదన వ్యక్తం చేశారు.

# జగన్ పర్యటనలో ఉద్రిక్తత

(మొదటిపేజీ తరువాయి

అడుగడుగునా బారికేడ్లు, ముళ్లకంచెలు ఏర్పాటు చేశారు. మెయిన్‌రోడ్డులోకి ప్రజలు ఎవ్వరూ రాకుండా కొత్తూరు, అయ్యప్పగుడి, ఆస్పత్రి రోడ్డు, వేదాయపాళెం, పొదలకూరు రోడ్డులో ముళ్ల కంచెలు ఏర్పాటు చేశారు. కోవూరు టౌన్‌లోకి ఎవ్వరూ ప్రవేశించకుండా మట్టిరోడ్డును జెసిబితో గుంతలు తవ్వారు. ఉదయం నుంచి నగరంలోనికి ఎవరినీ రానివ్వలేదు. జగన్ నగరానికి చేరుకున్న కొద్దిసేపటికే అభిమానులు, కార్యకర్తలు ఒక్కసారిగా ఆటోలు, వాహనాల మీదుగా పెద్దఎత్తున్న నగరంలోకి తరలివచ్చారు. ప్రభుత్వ ఆస్పత్రి వద్ద బారికేడ్లను తోసుకుంటూ వైసిపి అభిమానులు, కార్యకర్తలు ముందుకు వెళ్లడంతో ఒక్కసారిగా తోపులాట చోటు చేసుకుంది. పోలీసులపై కార్యకర్తలు పడిపోవడంతో ఓ కానిస్టేబుల్‌కు చెయ్యి విరిగింది. దీంతో పోలీసులు లాఠీఛార్జ్ చేశారు. విషయం తెలుసుకున్న ప్రసన్నకుమార్‌రెడ్డి అక్కడి చేరుకుని పోలీసులతో వాగ్వాదానికి దిగారు. ఆర్అండ్‌బి గెస్ట్‌హౌస్ ఎదుట రోడ్డుపై బైఠాయించారు. జగన్ వచ్చే వరకూ అక్కడే ధర్నా చేశారు. ఆయన రాగానే అక్కడి నుంచి వెళ్లిపోయారు.

గురువారం ఉదయం పది గంటలకు కొత్తూరులో ఏర్పాటు చేసిన హెలిప్యాడ్ వద్దకు జగన్‌మోహన్‌రెడ్డి చేరుకున్నారు. హెలిప్యాడ్ వద్ద జగన్‌ను కలిసేందుకు అతికొద్ది మందికి మాత్రమే పోలీసులు అనుమతించారు. అక్కడి నుంచి నెల్లూరు సెంటర్ జైలుకు చేరుకున్నారు. రిమాండ్‌లో ఉన్న మాజీ మంత్రి కాకాణి గోవర్ధన్‌రెడ్డితో 30 నిమిషాల పాటు జగన్ ములాఖత్ అయ్యారు. అనంతరం అక్కడి నుంచి నల్లపరెడ్డి ప్రసన్నకుమార్ రెడ్డి ఇంటికి వెళ్తున్న దారిలో బుజబుజ నెల్లూరు వద్దకు రాగానే జిల్లా నలుమూలల నుంచి పెద్ద ఎత్తున తరలొచ్చిన వైసిపి నాయకులు, కార్యకర్తలు ఒక్కసారిగా రోడ్డు మీదకొచ్చారు. భారీ జనసందోహం నడుమే సుజాతమ్మ కాలనీలోని మాజీ మంత్రి నల్లపరెడ్డి ప్రసన్నకుమార్‌రెడ్డి ఇంటికి జగన్ వెళ్లారు. కుటుంబ సభ్యులతో భేటీ అయ్యారు. అనంతరం మీడియాతో జగన్ మాట్లాడుతూ%ొ%. రాష్ట్రంలో రెడ్‌బుక్ పాలన సాగుతోందని, వైసిపి నేతలను అకారణంగా జైలుకు పంపుతున్నారని విమర్శించారు. తాము మూడేళ్ల తరువాత అధికారంలోకి వస్తామని, అప్పుడు ఇంత కంటే ఎక్కువ చూస్తారని హెచ్చరించారు. ఈ రోజు మీరు ఏం చేస్తే, రేపు అంతకంటే తాము ఎక్కువ చేస్తామన్నారు. సూపర్ సిక్స్ అంటూ ప్రజలను చంద్రబాబు మోసం చేశారని విమర్శించారు. ప్రసన్నకుమార్ ఇంటిలోకి మారుణాయుధాలతో ప్రవేశించి ఫర్నీచర్‌ను ధ్వరసం చేశారని..ఇలాంటి దిగజారుడు రాజకీయాలు ఎప్పుడూ చూడలేదన్నారు. జగన్ వెంట మాజీ ఉప ముఖ్యమంత్రి నారాయణ స్వామి, మాజీ మంత్రులు కారుమూరు నాగేశ్వరరావు, నల్లపరెడ్డి ప్రసన్నకుమార్‌రెడ్డి, ఎమ్మెల్సీలు పి. చంద్రశేఖర్‌రెడ్డి, మేరిగ మురళి, నాయకులు ఆదాల ప్రభాకర్‌రెడ్డి, ఆనం విజయకుమార్‌రెడ్డి, ఆనం అరుణమ్మ తదితరులున్నారు.

# భారత్-రష్యాతోప ఒప్పందం చేసుకున్నా సంబంధం లేదు

**అమెరికా - సూర్య వాస్తవం, జూలై 31**

భారత్‌తో రష్యా ఎలాంటి వాణిజ్య ఒప్పందం చేసుకున్నా తమకు అభ్యంతరం లేదని అమెరికా అధ్యక్షుడు డొనాల్డ్ ట్రంప్ స్పష్టం చేశారు. ఆ దేశాలు వారి ఆర్థిక వ్యవస్థను మరింత దిగజార్చుకుంటున్నాయని ఆయన వ్యాఖ్యానించారు. ఈ మేరకు ట్రూత్ సోషల్ వేదికగా భారత్, రష్యా వాణిజ్య సంబంధాలపై ఆయన మరోసారి స్పందించారు. భారత్ అత్యధిక సుంకాలు విధిస్తోందని, అందుకే న్యూఢిల్లీతో తాము చాలా తక్కువగా వ్యాపారం చేస్తున్నామని ఆయన పునరుద్ఘా టించారు. రష్యా, అమెరికా కలిసి ఎలాంటి వ్యాపారాలు చేయడం లేదని ఆయన తేల్చి చెప్పారు. భారత్ దిగుమతులపై ట్రంప్ 25 శాతం సుంకం విధిస్తున్నట్లు ఇదివరకే ప్రకటించిన విషయం తెలిసిందే. రష్యా నుంచి భారీగా చమురును కొనుగోలు చేయడమే ఇందుకు కారణమని ఆయన వెల్లడించారు. ఈ సందర్భంగా రష్యా మాజీ అధ్యక్షుడు దిమిత్రి మెద్వెదేవ్‌పై ఆయన తీవ్రంగా మండిపడ్డారు. తమతో వాషింగ్టన్ గేమ్ ఆడుతోందని దిమిత్రి అంటున్నారని, బహుశా తనే ఇంకా అధ్యక్షుడిగా ఉన్నానని భావిస్తున్నాడేమోనని ట్రంప్ వ్యాఖ్యానించారు.

## సంపాదకీయం

# ట్రంప్ అన్నంత పనిచేసేశాడు



ఫ్రెండూ ఫ్రెండూ అంటూనే భారత్‌పై 25 శాతం సుంకం బాంబ్‌ను భారత్‌పై వేసిన డోనాల్డ్ ట్రంప్ గట్టి షాక్ ఇచ్చారు. ట్రూత్ సోషల్‌లో ట్రంప్ ఈ ప్రకటన చేశారు.ఆగస్టు 1 నుంచి భారత్ నుంచి వచ్చే ఉత్పత్తులపై అమెరికా 25 శాతం టారిఫ్‌ను విధిస్తుందని తెలిపారు. డోనల్ట్ ట్రంప్ ఇప్పటికే పలు దేశాలపై టారిఫ్‌లు విధిస్తున్నట్లు ప్రక టించారు. అయితే, చర్చల కోసం ఈ టారిఫ్‌లను ప్రస్తుతం నిలిపివేశారు.ట్రేడ్ డీల్‌పై చర్చల కోసం ఆగస్టు 1ని తుది గడువుగా నిర్ణయించారు."భారత్‌లో ఏ దేశంలో లేని విధంగా అత్యంత కఠినమైన, అన్యాయమైన వాణిజ్య ఆంక్షలు ఉన్నాయి. అంతేకాక, భారత్ పెద్ద మొత్తంలో సైనిక ఆయుధాలను రష్యా నుంచి కొంటోంది. యుక్రెయిన్‌లో రష్యా చేస్తోన్న దాడులను ఆపాలని ప్రతి ఒక్కరూ కోరుకుంటుంటే, చైనాతో పాటు భారత్ కూడా రష్యాకు అతిపెద్ద చమురు కొనుగోలుదారుగా ఉంది" అని ట్రూత్ సోషల్‌లో ట్రంప్ రాశారు."ఇవన్నీ అంత మంచివి కావు. వీటన్నింటికీ భారత్‌పై ఆగస్టు 1 నుంచి జరిమానాతో సహా 25 శాతం సుంకాలను విధిస్తున్నాం. ఈ అంశంపై దృష్టి సారించినందుకు ధన్యవాదాలు, మేక్ అమెరికా గ్రేట్ అగైన్" అని ట్రంప్ తన ట్రూత్ సోషల్‌లో పేర్కొన్నారుట్రేడ్ డీల్‌పై భారత్, అమెరికా మధ్య ప్రస్తుతం చర్చలు జరుగుతున్నాయి. కానీ, ఇంకా ఎటువంటి ఒప్పందం కుదరలేదు.ఇక ఇప్పుడు పాక్ తో చేతులు కలిపి భారత్ పై సంచలన వ్యాఖ్యలు చేశారు. 25% సుంకాలు భారత్ పై విధించిన అమెరికా మరోవైపు దాయాది దేశం పాకిస్తాన్‌తో దోస్తీ చేసి చమురు నిల్వలను అభివృద్ధి చేసే దిశగా డీల్ కుదుర్చుకున్నట్లు ప్రకటించారు. పైగా ఎమో ?ఎవరికి తెలుసు ఏదో ఒక రోజు పాకిస్తాన్ కూడా భారత్‌కు ఇంధనం విక్రయించవచ్చు అని అన్నారు. ఇండియా తమ మిత్ర దేశం అంటూ బిల్డప్ ఇచ్చే ట్రంప్ దాయాదితో చేతులు కలపడం పై రాజకీయ, వాణిజ్య వర్గాల్లో ఆందోళన వ్యక్తం అవుతోంది.అయితే ఆ కొద్దిసేపటి తర్వాత మోదీ నా ఫ్రెండ్ ట్రేడ్ డీల్ పై ఇంకా చర్చలు కొనసాగుతున్నాయని ట్రంప్ వ్యాఖ్యలు చేశారు.

ఇండియా యుఎస్ ప్రకటించిన 25శాతం ట్యారీఫ్ పెనాల్టీ పై ఇంకా చర్చలు జరుగుతున్నాయన్నారు. ఇండియా అధికంగా ట్యారిఫ్స్ విధించడం, బ్రిక్స్ మెంబర్‌గా ఉండటాన్ని సమస్యగా భావిస్తున్నాం. బ్రిక్స్ డాలర్‌కు ముప్పుగా మారింది. ఇది సహించం ట్యారిఫ్ పెనాల్టీ డీల్ పై ఈ వారంతంలో క్లారిటీ వస్తుందని వ్యాఖ్యలు చేశారు .ట్రంప్ వ్యాఖ్యలపై స్పందించిన కేంద్ర ప్రభుత్వం ఇరుదేశాల పరస్పర ప్రయోజనాల కోసం కొన్ని నెలలుగా సంప్రదింపులు జరుపుతున్నట్లు తెలిపింది. ద్వైపాక్షిక వాణిజ్యంపై ఎలా ఉండబోతుందో అధ్యయనం చేస్తున్నట్లు పేర్కొంది. దేశ ప్రయోజనాలను పరిరక్షించేందుకు అవసరమైన చర్యలు తీసుకుంటామంది. 25% భారత్ పై సుంకం విధించిన డోనాల్డ్ ట్రంప్ పాకిస్తాన్‌తో వాణిజ్య ఒప్పందం కుదిరిందని ప్రకటించారు. దక్షిణ కొరియా నుంచి అమెరికాకు వచ్చే వస్తువులపై 15% సుంకం విధిస్తామన్నారు. ట్యారిఫ్‌పై వైట్ హౌస్ బిజీగా ఉందన్నారు. అయితే పాకిస్తాన్ తో భారీ చమురు నిల్వలు అభివృద్ధిపై రెండు దేశాలు కలిపి పని చేస్తాయని అమెరికా కొత్త ఒప్పందం పై సంతకం చేసిందన్నారు. ఇక భాగస్వామ్యాన్ని ముందుకు తీసుకెళ్లడానికి ఒక చమురు కంపెనీని కూడా ఏర్పాటు చేయనున్నట్లు ప్రకటించారు. దీనివల్ల మన దేశానికి, ఎకానమీకి తీవ్ర నష్టం. యుఎస్ బెదిరింపులకు పీఎం భయపడకూడదు. పాక్ చైనాతో పాటు యూఎస్ సైతం మనకు పెద్ద సమస్యగా మారిందన్నారు. మరో వైపుఇతర దేశాల నుంచి కొనుగోలు చేసే ఉత్పత్తులపై విధించే పన్నునే టారిఫ్ అంటారు.విదేశీ కంపెనీల పోటీ నుంచి నిర్దేశిత రంగాలను రక్షించేందుకు వివిధ దేశాలు సాధారణంగా ఈ టారిఫ్‌ను వేస్తుంటాయి.10 శాతం బేస్‌లైన్ టారిఫ్ అంటే.. ఒక వస్తువు ధర 10 డాలర్లు ఉంటే, దానిపై 1 డాలర్ పన్ను పడుతుంది. అంటే దిగుమతి చేసుకున్నందుకు మొత్తంగా అయ్యే ఖర్చు 11 డాలర్లు.అమెరికాకు విదేశీ వస్తువులను తీసుకొచ్చే కంపెనీలు ప్రభుత్వానికి ఈ పన్నులు చెల్లించాలి.కంపెనీలు ఈ మొత్తంలో కొంత భాగాన్ని లేదా అదనపు ఖర్చు మొత్తాన్ని వినియోగదారులకు బదలాయిస్తుంటాయి.అమెరికా వస్తువులను దిగుమతి చేసుకునే దేశాలు భారీగా పన్నులు విధిస్తే, అమెరికా దిగుమతి చేసుకునే ఉత్పత్తులపై కూడా భారీగా పన్నుల వడ్డింపు ఉంటుందని అధ్యక్షుడు ట్రంప్ చెబుతున్నారు.ట్రంప్ దీన్ని 'రెసిప్రోకల్ టారిఫ్' అంటున్నారు.భారత్‌పై ట్రంప్ 25 శాతం సుంకాలను విధించారు. పెనాల్టీ కూడా వేశారు. ట్రంప్ కోసం నరేంద్ర మోదీ ప్రచారం చేశారు. 'అబ్ కీ బార్ ట్రంప్ సర్కార్' (ఈసారి ట్రంప్ ప్రభుత్వం) అంటూ నినాదాలు కూడా చేశారు.

ఆయన్ను ఒక సోదరుడిలా ఆలింగనం చేసుకున్నారు. అందుకు బదులుగా, ఇలాంటి కఠినమైన సుంకాలను ట్రంప్ భారత్‌పై వేశారు. ఇది ప్రభుత్వ విదేశాంగ విధానపు వైఫల్యం. ఒక వ్యక్తి స్నేహం వల్ల దేశమంతా మూల్యం చెల్లించుకోవాల్సి వస్తోంది" అని విమర్శించారు.'పరస్పర చర్చల తర్వాత ప్రెసిడెంట్ ట్రంప్ ఈ నిర్ణయం తీసుకున్నారని నేను అనుకోను. అమెరికా పరిపాలనా యంత్రాంగంతో మన వాణిజ్య మంత్రి నిత్యం చర్చలు జరుపుతున్నారు. ఈ అంశంపై చర్చల విషయంలో ఏదైనా అభ్యర్థన, డిమాండ్ ఉంటే పరిగణనలోకి తీసుకోవాలి. అప్పుడే భారత్ ఎలాంటి నష్టాన్ని ఎదుర్కోదు" అని బీజేపీ ఎంపీ అశోక్ చవాన్ అన్నారు. టారిఫ్‌లపై ప్రకటనకు ముందు అమెరికా ప్రతినిధుల బృందం ఆగస్టు 25న న్యూఢిల్లీలో వాణిజ్య ఒప్పందంపై ఆరో విడత చర్చలకు రానున్నట్టు అధికారికంగా ప్రకటించడం గమనార్హం. ఈ నేపథ్యంలో ట్రంప్ చర్యను ఒత్తిడికి ఒక వ్యూహాత్మక ఎత్తుగడగా విశ్లేషకులు పరిగణిస్తున్నారు. ఇక, ఉక్రెయిన్ యుద్ధం తర్వాత రష్యా నుంచి భారత్ చమురు పెద్ద ఎత్తున కొనుగోలు చేస్తోంది. యుద్ధానికి ముందు 0.2% ఉండగా.. ఇప్పుడు సుమారు 35-40% వరకు పెరిగాయి. ఈ విషయంలో చైనా తర్వాత రష్యా నుంచి ఆయిల్ దిగుమతి చేసుకుంటోన్న రెండో అతిపెద్ద దేశగా భారత్ నిలిచింది. అమెరికా, పశ్చిమ దేశాలు రష్యాపై ఒత్తిడి తేవాలని యత్నిస్తున్న సమయంలో, భారత్ వ్యవహారం తప్పుడు సంకేతాలు పంపుతోందని ట్రంప్ మండిపడుతున్నారు.

# లిక్కర్ కేసు... నెక్స్ట్ అరెస్టులేనా

**విజయవాడ - సూర్య వాస్తవం**



లిక్కర్ కేసు దర్యాప్తు స్పీడప్ అయింది. మూడు నెలలుగా వరుస పెట్టి అరెస్టులు నడుస్తున్నాయ్. లాస్ట్‌కు వైసీపీ ఎంపీ మిథున్‌రెడ్డిని కూడా సిట్ అరెస్ట్ చేసి జైలుకు పంపింది. ఆ తర్వాత మూమెంటమ్ ఇంకా స్పీడప్ అయినట్లు కనిపిస్తోంది. సాధ్యమైనంత త్వరగా ఈ కేసును పూర్తిగా కోర్టు మెట్లెక్కించే ప్రయత్నం జరుగుతోంది. అంతిమ లబ్ధిదారుడని చెప్తున్న వ్యక్తి టార్గెట్‌గా..పకడ్బందీగా ఆధారాలు, నగదు సీజ్‌తో లిక్కర్ కేసును సిట్ మరింత స్ట్రాంగ్ చేస్తుదంటున్నారు. ఇప్పటివరకు స్కామ్ లేదు..లావాదేవీలు లేవు..అంతా ట్రాన్సపరెంట్‌గా జరిగిందని..తమను ఇబ్బంది పెట్టే కుట్ర చేస్తున్నారని ఆరోపిస్తూ వస్తున్నారు వైసీపీ అగ్రనేతలు. లిక్కర్ కేసు నిందితుల అకౌంట్లు, వారి కంపెనీలకు సంబంధించి సిట్ ఇప్పటికే 62.85 కోట్లు విలువ చేసే నగదు, ఇతర వస్తువులను సీజ్ చేసింది. ఇప్పుడు మరోసారి హైదరాబాద్‌లో 11 కోట్ల రూపాయలు పట్టుకుంది. సేమ్‌టైమ్‌లో ఏ4గా ఉన్న వరుణ్‌ను అరెస్ట్ చేసింది. లిక్కర్ కేసులో ఏ1గా ఉన్న రాజ్‌కసిరెడ్డి ఇచ్చిన ఇన్ఫోతోనే..వరుణ్ అరెస్ట్‌తో నగదు సీజ్ జరిగిందని అంటున్నారు.హైదరాబాద్ శివార్లలోని ఓ గెస్ట్ హౌస్ లో అట్టపెట్టెల్లో దాచిన నోట్ల కట్టలను ఏపీ పోలీసులు స్వాధీనం చేసుకున్నారు. నగర శివార్లలోని కాచారం గ్రామంలో సులోచన ఫార్మ్ హౌస్ లో భారీగా నగదు దాచినట్లు అందిన పక్కా సమాచారంతో దాడులు చేసి నగదు సీజ్ చేశారు. ఈ డబ్బు లిక్కర్ స్కాంలో వచ్చిన కమిషన్ డబ్బుగా పోలీసులు చెబుతున్నారు. ఏ40 వరుణ్ ఇచ్చిన సమాచారంతో సిట్ పోలీసులు సులోచన ఫార్మ్ హౌస్‌లో తనిఖీ చేయగా 12 అట్ట పెట్టెల్లో రూ.11 కోట్లు నగదు బయటపడింది.భారీగా నగదు లభించడంతో లిక్కర్ స్కామ్‌లో సిట్‌కు పెద్ద ఆధారం దొరికినట్లు అయింది. అంతేకాకుండా సిట్ మొదటి నుంచి చెబుతున్నట్లు హైదరాబాద్ కేంద్రంగా పెద్ద ఎత్తున నగదు చేతులు మారిందని ఈ ఘటన రుజువు చేసిందని అంటున్నారు. లిక్కర్ స్కాం కేసులో ఏ1గా ఆరోపణలు ఎదుర్కొంటున్న కేసిరెడ్డి రాజశేఖర్‌రెడ్డికి ఏ40 వరుణ్ ప్రధాన అనుచరుడుగా చెబుతున్నారు. వరుణ్‌తో పాటు ఇదే కేసులో మరో ఏ12 చాణక్య లిక్కర్ స్కాంలో కమిషన్ డబ్బు వసూలు చేసేవారని సిట్ పోలీసులు చెబుతున్నారు.ఈ ఇద్దరిని గతంలోనే అరెస్టు చేయగా, కమిషన్ కోసం వసూలు చేసిన డబ్బుపై ప్రశ్నించడంతో ఈ డంప్ బయటపడినట్లు తెలుస్తోంది. అయితే దొరికిన డబ్బు తమదని నిందితులు ఒప్పుకోకపోవచ్చు. తాము ఎలాంటి సమాచారం ఇవ్వకున్నా భయపెట్టి సంతకాలు చేయించారని కూడా రివర్స్ అలిగేషన్స్ చేయొచ్చు. ఈ నగదు సీజ్‌తోనే అంతా జరిగిపోతుందని అనుకోవడానికి అవకాశం ఏం లేదు. కానీ సిట్‌కు ఇదొక అస్త్రంగా మారొచ్చంటున్నారు.లిక్కర్ కేసులో బిగ్ బ్లాస్టింగ్ న్యూస్ రాబోతుందన్న ఊహాగానాలకు ఈ డెవలప్‌మెంట్స్ బలం చేకూరుస్తున్నాయి.

పెద్దఎత్తున నగదు దొరకడంతో కీలక మలుపు తిరిగినట్లు అయింది. ఇప్పటివరకు అకౌంట్లలో ఉన్న బ్యాలెన్స్, ఆస్తులను, వస్తువులను జప్తు చేశారు సిట్ అధికారులు. ఇప్పుడు ఏకంగా 11 కోట్ల రూపాయల నగదు దొరికింది. ఇది కీలక ఆధారంగా..స్కామ్ జరిగిందని ప్రూవ్ చేయడానికి సిట్‌కు ఉపయోగ పడుతుందని అంచనా వేస్తున్నారు. అయితే ఈ పరిణామాలను బట్టి చూస్తే లిక్కర్ కేసులో త్వరలో పెద్ద తిమింగలం అరెస్ట్ పక్కా అంటూ టీడీపీ ఇస్తున్న లీకులు నిజం కాబోతున్నాయన్న టాక్ నడుస్తోంది. ఇప్పటికే ఎంపీ మిథున్‌రెడ్డిని అరెస్ట్ చేసింది సిట్. లిక్కర్ వ్యవహారంలో ఆయనే కీలక సూత్రధారుడని మొదటి నుంచి ఆరోపిస్తూ వస్తోన్న సిట్..9 నెలల తర్వాత ఆయన్ను అరెస్ట్ చేసింది. ఇక నెక్స్ట్ అరెస్ట్‌కు పెద్ద గ్యాప్ ఉండకపోవచ్చని అంటున్నారు. త్వరలోనే అరెస్ట్ అవుతారని ప్రచారంలో ఉన్న వారిలో ఇద్దరు వైసీపీ అగ్రనేతల వంతు కూడా రావొచ్చంటున్నారు. వైసీపీ అధినేత, ఆయనకు అత్యంత సన్నిహితుడిగా ఉండే వ్యక్తి..ఆ ఇద్దరికి ఉచ్చు బిగించే కార్యక్రమం వేగంగా జరుగుతోందన్న ప్రచారం బయలుదేరింది. అయితే అన్ని ప్రూఫ్స్ ఉన్నాయని..ఇంకా ఆధారాలు రాబట్టాల్సి ఉందని అంటున్నారు కూటమి పెద్దలు. త్వరలో మిథున్‌రెడ్డిని కస్టడీకి తీసుకుని విచారించి..ఆ తర్వాత కింగ్‌పిన్‌గా ఆరోపిస్తున్న నేతలకు నోటీసులు ఇస్తారన్న టాక్ నడుస్తోంది. ఏదైనా హైదరాబాద్ శివారులో దొరికిన నగదుతో లిక్కర్ కేసు మరో టర్న్ తీసుకోవడం పక్కా. నెక్స్ట్ సిట్ అడుగులు ఎటువైపు పడతాయో చూడాలి.

# సింగపూర్ పైనే ఆశలన్నీ

**విజయవాడ - సూర్య వాస్తవం**



అమరావతి రాజధాని నిర్మాణ పనులు శర వేగంగా జరుగుతున్నాయి. 2028 నాటికి అమరావతిని ఒక కొలిక్కి తేవాలని చంద్రబాబు భావిస్తున్నారు. దాదాపు ఏడాది పాటు నిధుల కోసం శ్రమించారు. ఆపై కేంద్ర ప్రభుత్వం కూడా సాయం ప్రకటించింది. దీంతో అమరావతికి నిధులు పోగయ్యాయి. ఈ క్రమంలోనే అమరావతి పునర్నిర్మాణ పనులను ప్రధాని నరేంద్ర మోడీతో ప్రారంభించారు. రాష్ట్ర ప్రభుత్వ పరంగా నిర్మాణాలు ప్రారంభమయ్యాయి. ప్రైవేటు సంస్థలు సైతం సన్నాహాలు ప్రారంభించాయి. కేంద్ర ప్రభుత్వ రంగ సంస్థలు సైతం నిర్మాణాలు జరిపించేందుకు ముందుకు వస్తున్నాయి. కేంద్ర ప్రభుత్వపరంగా రైల్వే, రోడ్డు ప్రాజెక్టు నిర్మాణ పనులు కూడా ప్రారంభం అవుతున్నాయి. ఇటువంటి పరిస్థితుల్లో అమరావతి పనులు ఇక వేగవంతం అయినట్టే. రాష్ట్ర ప్రభుత్వ పరంగా తీసుకుంటే అమరావతి రాజధాని అనేది ప్రాధాన్యత అంశంగా మారింది. సాధారణ పరిపాలన కొనసాగిస్తూనే అమరావతిని పూర్తి చేయాలన్నది చంద్రబాబుప్లాన్. అదే సమయంలో సంక్షేమ పథకాలను సైతం పారదర్శకంగా అమలు చేసి ప్రజల అభిమానాన్ని పొందాలన్నది ప్రణాళిక. ప్రజల్లో సంతృప్తి స్థాయి పెరగాలి. అమరావతి రాజధాని ఒక రూపం రావాలి. ప్రజలు దానిని గుర్తించాలి. 2029లో కూటమికి మరోసారి అవకాశం ఇవ్వాలి. చంద్రబాబు దూరంగా ఆలోచన చేస్తోంది అదే. అయితే ప్రతిపక్షాలు మాత్రం వచ్చిన ఏడాదిలోనే అప్పులు పెరిగిపోయాయని ఆరోపిస్తున్నాయి. అభివృద్ధి లేదని చెబుతున్నాయి. కానీ ప్రజల్లో మాత్రం ఆ అభిప్రాయం లేదు. ఎక్కడ వ్యతిరేకత కనిపించడం లేదు. కానీ అసంతృప్తి మాత్రం వ్యక్తమవుతోంది.ఎవరు ఎన్ని కుట్రలు చేసినా అమరావతి ఇక ఆగదు. తాజాగా సింగపూర్ వెళ్లారు చంద్రబాబు. తనతో పాటు ప్రత్యేక బృందాన్ని తీసుకెళ్లారు. రాష్ట్రానికి పెట్టుబడులు తీసుకురావాలన్న ఆలోచనతోనే ఆయన సింగపూర్ పర్యటనకు వెళ్లారు. అయితే పనిలో పనిగా అమరావతి రాజధానికి కూడా సింగపూర్ బృందం సాయం అడగనున్నారు. గతంలో కూడా అమరావతి రాజధానిలో సింగపూర్ ప్రభుత్వం భాగస్వామ్యం అయింది. ఇప్పుడు కూడా అమరావతి రాజధాని నిర్మాణంలో సింగపూర్ ను పాలుపంచుకోవాలని ఆయన కోరే అవకాశం ఉంది. మరోవైపు చంద్రబాబు ఆలోచనలను ఇష్టపడే పారిశ్రామికవేత్తలు ఉన్నారు. ఉన్నత రంగాల్లో ఉన్నవారు ఉన్నారు. వారందరిని గతం మాదిరిగా అమరావతి నిర్మాణం కోసం సాయం చేయాలని అడిగితే మాత్రం తప్పకుండా ముందుకు వస్తారు. అయితే అమరావతి రాజధాని నిర్మాణాన్ని ప్రభుత్వ బాధ్యతగా తీసుకొని.. పి4 కార్యక్రమంలో భాగంగా రాష్ట్రవ్యాప్తంగా ఉన్న నిరుపేదల జీవన ప్రమాణాన్ని పెంచాలన్న ఆలోచనలో చంద్రబాబు ఉన్నారు. వారికి సాయం చేసేందుకు మాత్రమే బంగారు కుటుంబాలు మార్గదర్శకులు పేరిట ఒక ప్రాజెక్టును రూపొందించారు. పేదలకు సాయం చేసే వీలుగా మార్గదర్శకులు కావాలని మాత్రమే విదేశాల్లో ఉన్న ప్రవాస ఆంధ్రులకు చంద్రబాబు కోరుతున్నారు. అమరావతి రాజధాని నిర్మాణాన్ని కేవలం ప్రభుత్వమే చేపట్టేలా ప్రణాళికలు రూపొందించారు. అంటే సమాంతరంగా పాలనలో అభివృద్ధితోపాటు సంక్షేమం కొనసాగించనున్నారు అన్నమాట.

### వైరల్ గా మారిన 143 కథ

వైసీపీ పాలన గురించి కొత్త కొత్త విషయాలు వెలుగులోకి వస్తున్నాయా? సింగపూర్‌లో పర్యటిస్తున్న సీఎం చంద్రబాబు టీమ్‌కి తెలిసిన ఆ విషమేంటి? సింగపూర్ ప్రభుత్వాన్ని మనీ డిమాండ్ చేసిందా? అవుననే అంటున్నాయి టీడీపీ వర్గాలు. ఇంతకీ ఏ విషయంలో తెలుసా? అక్కడికే వచ్చేద్దాం. 2014-19 మధ్యకాలంలో ఏపీ రాజధాని అమరావతికి ఉచితంగా మాస్టర్ ప్లాన్ ఇచ్చింది సింగపూర్ ప్రభుత్వం. అంతేకాదు పెట్టుబడులు పెట్టి పనులు మొదలు పెట్టడానికి ముందుకొచ్చింది. అయితే 2019లో టీడీపీ సర్కార్ పడిపోగానే పావులు కదిపింది అప్పటి వైసీపీ సర్కార్. ఆనాడు వైసీపీ ప్రభుత్వం సింగపూర్ ప్రభుత్వానికి ఓ లెటర్ పంపించింది. అడ్వాన్స్‌గా రూ. 143 కోట్లు ఇస్తే అమరావతి పనులు సాగుతాయన్నది అందులో ప్రధాన పాయింట్. అమరావతి-సింగపూర్ ప్రాజెక్ట్‌లో వైసీపీ డిమాండ్ చేసిన అడ్వాన్స్ ఇవ్వలేకపోవడంతో ఆ ప్రాజెక్టు నిలిపివేసింది. దానికి రకరకాలుగా కారణాలు చెప్పి అమరావతి నిర్మాణాన్ని గడిచిన ఐదేళ్లు ఆపేసింది వైసీపీ ప్రభుత్వం. ప్రస్తుతం సీఎం చంద్రబాబు టీమ్ సింగపూర్‌లో పర్యటిస్తోంది. అమరావతి విషయంలో సింగపూర్ ప్రభుత్వంతో చంద్రబాబు టీమ్ సమావేశమైంది. ఈ నేపథ్యంలో ఆనాటి విషయాలు తెలిసి ఒక్కసారిగా నేతలు షాకయ్యారు.

ఈ విషయాన్ని ఎక్స్ వేదికగా ప్రస్తావించింది టీడీపీ.యూత్ భాషలో 143 అంటే ఐ లవ్ యూ అని.. అదే జగన్ సీక్రెట్ భాషలో అయితే 143 అంటే ఐ లూట్ యూ అంటూ పేర్కొంది. దీని వెనుక ఇంకెన్ని విషయాలు చంద్రబాబు టీమ్‌కి తెలిసిందో తెలీదు. కేవలం ఈ ఒక్క విషయాన్ని బయటపెట్టింది. వైసీపీ ప్రభుత్వం గురించి చెప్పనక్కర్లేదు. వైసీపీ ప్రవేశపెట్టిన స్కీమ్‌లు ఏమోగానీ స్కాములుగా మార్చేశారంటూ పదేపదే టీడీపీ నేతలు చెబుతున్నారు. దాని ప్రకారమే లిక్కర్ వ్యవహారం వెలుగులోకి వచ్చింది. ఇసుక వ్యవహారంలో అలాగే సాగిందని అంటున్నారు. తాజాగా సింగపూర్ ప్రాజెక్టు వ్యవహారం వెలుగులోకి వచ్చింది. రాబోయే రోజుల్లో జగన్ పాలన గురించి ఇంకెన్ని కొత్త విషయాలు బయటకు వస్తాయో చూడాలి

# పరామర్శల పేరుతో జగన్ బలప్రదర్శనలు

**నెల్లూరు - సూర్య వాస్తవం, జూలై 31**

వైసీపీ అధినేత జగన్ నెల్లూరు పర్యటనపై రాష్ట్ర హోంమంత్రి అనిత తీవ్రస్థాయిలో ధ్వజమెత్తారు. ప్రస్తుతం పరామర్శల పేరుతో జగన్ బలప్రదర్శనలు చేస్తున్నారని అనిత ఆగ్రహం వ్యక్తం చేశారు. జగన్ పర్యటనలకు తాము అభ్యంతరం చెప్పబోమని, అయితే వైసీపీ సరైన సమాచారం ఇవ్వడం లేదని ఆమె ఆరోపించారు. తగిన సమాచారం అందిస్తే, అందుకు అనుగుణంగా ఏర్పాట్లు చేయడానికి ప్రభుత్వం సిద్ధంగా ఉందని ఆమె స్పష్టం చేశారు. మహిళల గురించి నీచంగా మాట్లాడిన వ్యక్తి ఇంటికి వెళ్లి జగన్ పరామర్శించడం ఏంటని అనిత తీవ్ర అభ్యంతరం వ్యక్తం చేశారు. సాక్షి ఛానెల్‌లో ఫేక్ వీడియోలు ప్రసారం అవుతున్నాయని, బంగారుపాళ్యం పర్యటన వీడియోలను నెల్లూరు పర్యటన వీడియోలుగా చూపిస్తున్నారని అనిత ఎద్దేవా చేశారు. పాత పర్యటనల వీడియోలను కూడా ప్రసారం చేస్తున్నారని, లేనిది ఉన్నట్టు, ఉన్నది లేనట్టు సాక్షిలో చిత్రీకరిస్తున్నారని ఆమె అన్నారు.

గురువారం జగన్ పర్యటనలో తమ కానిస్టేబుల్‌కు చేయి విరిగిందని అనిత వెల్లడించారు. జగన్ ఏ పర్యటనకు వెళ్లినా ఏదో ఒక అవాంఛనీయ ఘటన జరుగుతుందని ఆమె విమర్శించారు. శాంతిభద్రతలకు విఘాతం కలిగిస్తే కచ్చితంగా చర్యలు తీసుకుంటామని హోంమంత్రి హెచ్చరించారు. ప్రజాసేవలో ఉన్న మహిళలపై వైసీపీ నేతలు ఇష్టానుసారం మాట్లాడుతున్నారని ఆమె మండిపడ్డారు. తన తల్లి, చెల్లి గురించి గతంలో నీచాతినీచంగా మాట్లాడినప్పుడు జగన్ ఎందుకు స్పందించలేదని అనిత ప్రశ్నించారు. తల్లి, చెల్లిపై కోర్టులో విజయం సాధించినందుకు జగన్ సంబరపడుతున్నారని విమర్శించారు. గతంలో వైసీపీ సామాజిక మాధ్యమాల్లో కొందరు వ్యక్తులు జగన్ తల్లి, చెల్లిపై అసభ్యకర పోస్టులు పెట్టినా, జగన్ మౌనంగా ఉన్నారని గుర్తుచేశారు.


మహిళలపై వ్యాఖ్యలు చేసిన వారిని పరామర్శించేందుకు ఇప్పుడు నెల్లూరు వచ్చారని ఆగ్రహం వ్యక్తం చేశారు. నల్లపురెడ్డి ప్రసన్నకుమార్ రెడ్డి ఇంటికి జగన్ వెళ్లడాన్ని అనిత ఈ సందర్భంగా పరోక్షంగా ప్రస్తావించారు. ప్రసన్నకుమార్ రెడ్డి ఇటీవల టీడీపీ ఎమ్మెల్యే వేమిరెడ్డి ప్రశాంతి రెడ్డిపై చేసిన

## నూతన ట్రాన్స్‌ఫార్మర్ ను ప్రారంభించిన యువనేత గుమ్మనూరు ఈశ్వర్



**పామిడి – సూర్య వాస్తవం, జులై 31:** పామిడి పట్టణం 11 వ వార్డులో ఓల్టేజ్ కారణంగా ప్రజలు ఇబ్బందులు పడుతున్నారని వార్డు ప్రజలు గుంతకల్లు నియోజకవర్గం శాసన సభ్యులు గుమ్మనూరు జయరాం తనయుడు పామిడి మరియు గుత్తి ఇంచార్జ్ గుమ్మనూరు ఈశ్వర్‌కి విన్నవించగా కరెంటు ఏ ఈ, మధుసూదన స్థానిక పట్టణ నాయకుల సాయంతో నూతన ట్రాన్స్‌ఫార్మర్ ను గురువారం రోజున గుమ్మనూరు జయరాం తనయుడు గుమ్మనూరు ఈశ్వర్ ప్రారంభించడం జరిగింది. ఈసందర్భంగా గుమ్మనూరు ఈశ్వర్ మాట్లాడుతూ గతంలో వార్డుల సమస్యలు తెలుసుకునేందుకు స్థానిక నాయకులతో కలిసి తిరిగామని ఎక్కడ ఏ సమస్య ఉన్న తన దృష్టికి తీసుకురావాలి అని గుమ్మనూరు ఈశ్వర్ తెలిపారు. విద్యుత్ సమస్య తీర్చిన యువనేత గుమ్మనూరు ఈశ్వర్ కి, ఏ ఈ మధుసూదన్‌కి స్థానిక నాయకులకు వార్డు ప్రజలు ధన్యవాదములు తెలిపారు. ఈ కార్యక్రమంలో పామిడి పట్టణ, మండలం కూటమి నాయకులు, కార్యకర్తలు పాల్గొన్నారు.

## నూతన వధూవరులను ఆశీర్వదించిన మాజీ ఎమ్మెల్యే వై.వెంకట్రామిరెడ్డి, చెన్నకేశవరెడ్డి



**పామిడి – సూర్య వాస్తవం, జులై 31:** వైస్సార్ కాంగ్రెస్ పార్టీ పామిడి పట్టణ ప్రధాన కార్యదర్శి ఖాసీం కుమారుడి వివాహంకు హాజరై నూతన వధువు వరువులను ఆశీర్వాదించిన వైస్సార్ కాంగ్రెస్ పార్టీ గుంతకల్లు నియోజకవర్గం సమానవ్యకర్త, మాజీ శాసన సభ్యులు వై.వెంకటరామి రెడ్డి, వైస్సార్సీపీ ఆర్గనైజేషన్ సెక్రటరీ పెమ్మక చెన్నకేశవరెడ్డి, టౌన్ కన్వీనర్ నాగూర్ ఈశ్వర్ రెడ్డి, మండల కన్వీనర్ రామకృష్ణ నాయక్, ఈ కార్యక్రమానికి ఎంపీపీలు, జడ్పీటీసిలు, మాజీ మార్కెట్ యార్డ్ చైర్మన్‌లు, వైస్ ఎంపీపీలు, సర్పంచ్‌లు, మండల కన్వీనర్లు, నియోజకవర్గ స్థాయి నాయకులు, పార్టీ జిల్లా, మండల వివిధ అనుబంధ సంఘాల నాయకులు, గ్రామ, వార్డు నాయకులు, కార్యకర్తలు, అభిమానులు భారీ సంఖ్యలో పాల్గొన్నారు.

## పదవీ విరమణ ఎస్ఐకు ఆత్మీయ వీడ్కోలు



**అనంతపురం క్రైం – సూర్య వాస్తవం, జూలై 31:** అనంతపురం నాల్గవ పట్టణ పోలీసు స్టేషన్లో పనిచేస్తూ పదవీ విరమణ పొందిన ఎస్సై అల్లాబకాష్ కు జిల్లా ఎస్పీ పి.జగదీష్ చేతుల మీదుగా సన్మానం చేసి అనంతరం పూలమాల వేసి శాలువాతో సత్కరించి ఆత్మీయ వీడ్కోలు పలికారు. పోలీసుశాఖలో 1984 సం. అడుగుపెట్టి కానిస్టేబుల్ నుండీ ఎస్సై వరకు అల్లాబకాష్ చేసిన సేవలను ఈసందర్భంగా గుర్తు చేసుకున్నారు. నాలుగు దశాబ్దాలకు పైగా పోలీసుశాఖకు సేవలు అందించిన అల్లా బకాష్ శేషజీవితం సుఖమయంగా, సంతోషంగా ఉండాలని జిల్లా ఎస్పీ ఆకాంక్షించారు. ఈ కార్యక్రమంలో ఏ.ఆర్ డీఎస్పీ నీలకంతేశ్వరరెడ్డి, ఆర్ ఐ లు మధు, పవన్ కుమార్, రాముడు, జిల్లా పోలీసు అధికారుల సంఘం అడహక్ కమిటీ సభ్యులు గాండ్ల హరినాథ్ , రిటైర్డ్ అయిన ఎస్సై అల్లాబకాష్ కుటుంబ సభ్యులు, తదితరులు పాల్గొన్నారు.

## డ్రగ్స్ వద్దు బ్రో

### - ఈగల్ సెల్‌లో గంజాయి, మాదకద్రవ్యాల పట్ల విద్యార్థులకు అవగాహన

**అనంతపురం క్రైం – సూర్య వాస్తవం, జూలై 31:** అనంతపురం పట్టణంలోనీ స్థానిక ఓల్డ్ టౌన్ లోని జూనియర్ కాలేజీలో ఈగల్ సెల్ ఆధ్వర్యంలో గంజాయి, మాదక ద్రవ్యాల దుర్వినియోగంపై విద్యార్థు లకు అవగాహన కార్యక్రమం నిర్వ హించారు. ఈ సందర్భంగా... విద్యార్థులకు మాదకద్రవ్యాల




వినియోగం వల్ల కలిగే ఆరోగ్యపరమైన, సామాజిక, చట్టపరమైన దుష్పరిణామాలపై సమగ్రమైన అవగాహన కల్పించారు. “డ్రగ్స్ ఒద్దు బ్రో” అనే నినాదంతో మాదక ద్రవ్యాల వినియోగానికి వ్యతిరేకంగా యువతలో చైతన్యం కలిగించాల్సిన అవసరాన్ని అధికారులు వివరించారు. మాదకద్రవ్యాల వల్ల విద్యాభవిష్యత్తు, కుటుంబ జీవితం ప్రమాదంలో పడతాయన్న సందేశాన్ని విద్యార్థులకు అందజేశారు. అలాగే, ఈగల్ సెల్ ద్వారా అందించబడుతున్న టోల్ ఫ్రీ హెల్ప్‌లైన్ నంబర్ 1972 గురించిన సమాచారం విద్యార్థులకు తెలియజేశారు. గంజాయి లేదా ఇతర మాదకద్రవ్యాల ఉత్పత్తి, రవాణా, లేదా వినియోగానికి సంబంధించిన అనుమానాస్పద సమాచారం ఉన్న పక్షంలో వెంటనే ఈ నంబర్‌కి సమాచారం ఇవ్వాలని సూచించారు. ఈ అవగాహన కార్యక్రమం ద్వారా విద్యార్థుల్లో మాదకద్రవ్యాల పట్ల అప్రమత్తత, చట్టపరమైన అవగాహన, సామాజిక బాధ్యతాభావం పెంపొందించడమే లక్ష్యంగా నిర్వహించారు.

# క్రమశిక్షణ, ఐక్యతకు నిలువుటద్దం బీజేపీ

- మాధవ్ జీవిత ప్రయాణం నాయకత్వానికి ప్రతీక
- పుట్టపర్తిలో భారీగా బీజేపీ శోభాయాత్ర
- మంత్రి సత్య కుమార్ యాదవ్



**శ్రీ సత్యసాయి జిల్లా బ్యూరో – సూర్య వాస్తవం, జూలై 31:** భారతీయ జనతా పార్టీ క్రమశిక్షణ ఐక్యతకు నిలువుటద్దమని రాష్ట్ర వైద్య ఆరోగ్యశాఖ మంత్రి సత్య కుమార్ యాదవ్ పేర్కొన్నారు. శ్రీ సత్యసాయి జిల్లా పుట్టపర్తిలో గురువారం జరిగిన శోభాయాత్ర, విస్తృత స్థాయి కార్యకర్తల సమావేశంలో మంత్రి ముఖ్య అతిథిగా పాల్గొన్నారు. ఆయనతో పాటు బీజేపీ రాష్ట్ర అధ్యక్షులు పి.వి.ఎన్. మాధవ్, ఆదోని శాసన సభ్యులు పార్థసారథి, జిల్లా అధ్యక్షులు జీఎం శేఖర్ తో పాటు వేలాదిగా పార్టీ నాయకులు, కార్యకర్తలు, మహిళా బృందాలు తరలివచ్చారు. శోభాయాత్ర – భక్తి, క్రమశిక్షణ, ఐక్యతకు నిలువెత్తు నిదర్శనంగా నిలిచింది. పుట్టపర్తిలో సైమా హోటల్ నుండి ఆర్.వి.జె. ఫంక్షన్ హాల్ వరకు జరిగిన శోభాయాత్ర బీజేపీ ఆధ్యాత్మిక భావజాలానికి, సామూహిక క్రమశిక్షణకు ప్రతీకగా నిలిచింది. ఈ ఊరేగింపును పి.వి.ఎన్. మాధవ్, మంత్రి సత్య కుమార్ యాదవ్ ఉత్సాహభరితంగా జెండా ఊపి ప్రారంభించారు. ఈ యాత్ర ద్వారా పార్టీ కార్యకర్తల అంకితభావం, పార్టీ పట్ల విశ్వాసం స్పష్టంగా ప్రత్యక్షమైంది. విస్తృత స్థాయి సమావేశం – నాయకత్వానికి కార్యకర్తల మద్దతు శోభాయాత్ర అనంతరం జరిగిన జిల్లా స్థాయి కార్యకర్తల సమావేశంలో సత్య కుమార్ యాదవ్ మాట్లాడుతూ, పోకాల వంశీ నందెగ్ర మాధవ్, ఈరోజు రాష్ట్ర అధ్యక్షుడిగా ఉన్నారు అంటే అది ఆయనకున్న నిబద్ధత, అహంభావం లేని ఆచరణ, కార్యకర్త స్థాయిలో మొదలైన విశ్వాస ప్రయాణం ఫలితమే. ఆయన ఆర్ఎస్ఎస్ కార్యకర్తగా తమ రాజకీయ జీవితం ప్రారంభించారు. అనంతరం యువమోర్చా అధ్యక్షుడిగా పార్టీని ఉత్సాహంగా ముందుకు నడిపారు. ఇవాళ రాష్ట్ర అధ్యక్షుడిగా బాధ్యతలు స్వీకరించిన మాధవ్ నిజమైన క్షేత్రస్థాయి నేతకు నిదర్శనం. పార్టీలో శ్రమించి ఎదగాలనే ఆశయాన్ని కలిగిన ప్రతి కార్యకర్తకు ఆయన ప్రస్థానం ఒక ఉత్తమ ఉదాహరణ. పార్టీలో పదవులు వారసత్వంగా రాకపోయినా, నిబద్ధతతో పనిచేస్తే ఎక్కడి నుంచైనా నాయకత్వం వరుసలోకి రావచ్చని ఆయన నిరూపించారు. ఇలాంటి నాయకుడి పట్ల కార్యకర్తల ప్రేమ, గౌరవం ఈ సభలో స్పష్టంగా కనిపించింది అని మంత్రి పేర్కొన్నారు. ధర్మవరం నుండి తెల్లవారుజామున నుండే కార్యక్రమానికి తరలివచ్చిన మహిళా కార్యకర్తల క్రమశిక్షణకు ఆయన ప్రత్యేకంగా అభినందనలు తెలిపారు. అనంతరం మంత్రి సత్య కుమార్ యాదవ్, ప్రధానమంత్రి మోదీ నాయకత్వం పట్ల గర్వాభిప్రాయం వ్యక్తం చేస్తూ, ప్రధానమంత్రి నరేంద్ర మోదీ పై ప్రశంసలు కురిపిస్తూ మోదీ నాయకత్వంలో భారతదేశం ప్రపంచ పటముపై తన గుర్తింపును మరింత బలంగా చాటింది. త్వరలో ఆయన జవహర్‌లాల్ నెహ్రూ గారిని అధిగమించి, దేశంలో అత్యధిక కాలం ప్రధానిగా సేవలందించిన నేతగా నిలవనున్నారు. ఇది ప్రతి దేశ భక్తుడికి గర్వించదగ్గ విషయం అని పేర్కొన్నారు. ఈ కార్యక్రమంలో మాజీ ఎమ్మెల్యే ఎంఎస్ పార్థసారథి, బిజెపి జిల్లా అధ్యక్షులు జి.ఎం. శేఖర్, బిజెపి రాష్ట్ర ప్రధాన కార్యదర్శి శివన్నారాయణ, బిజెపి రాష్ట్ర ఉపాధ్యక్షులు విష్ణువర్ధన్ రెడ్డి, బిజెపి రాష్ట్ర ఉపాధ్యక్షులు చంద్రమౌళి, బిజెపి జిల్లా ఇన్చార్జ్ బాలకృష్ణ యాదవ్, దళిత మోర్చా రాష్ట్ర అధ్యక్షులు గుడిసే దేవానంద్, ఉత్తమ్ రెడ్డి, సుదర్శన్, యువ మోర్చా రాష్ట్ర అధ్యక్షులు మిట్టా వంశీకృష్ణ, పార్లమెంట్ సంయోజక్ హిందూపురం రమణమూర్తి, రాష్ట్ర కార్యవర్గ సభ్యులు రమేశ్ రెడ్డి, తలుపుల గంగాధర్, పిటి.అంజినేయులు, జిల్లా ప్రధాన కార్యదర్శులు.అమర దేవేంద్ర, హరికృష్ణ గౌడ్, సాకే ఓబులేసు, బిజెపి సీనియర్ నాయకులు, మహిళా నాయకురాలు, కార్యకర్తలు తదితరులు పాల్గొన్నారు.

# అహుడా పరిధిలో ల్యాండ్ బ్యాంకుని గుర్తించాలి

### - ఇన్‌ఛార్జి జిల్లా కలెక్టర్ శివ్ నారాయన్

**అనంతపురం కలెక్టరేట్ – సూర్య వాస్తవం, జూలై 31:** అవుడా పరిధిలో ల్యాండ్ బ్యాంక్ ని గుర్తించాలని ఇన్చార్జి జిల్లా కలెక్టర్ శివ్ నారాయన్ శర్మ సంబంధిత శాధికారులను ఆదేశించారు. గురువారం ఉదయం తన క్యాంపు కార్యాలయంలో అహుడా విభాగం లోని ప్రణాళిక, ఇంజనీరింగ్ అధికారులతో సమీక్ష సమావేశం నిర్వహించారు. ప్రతి గురువారం నిర్వహించే ఈ సమావేశంలో ఇప్పటివరకు అహుడ అభివృద్ధి పనులపై జరిగిన పురోగతిపై ఇన్చార్జి జిల్లా కలెక్టర్ సమీక్షించారు. అనంతరం మాట్లాడుతూ జిల్లాలోని వివిధ మున్సిపాలిటీలను మరింతగా అభివృద్ధి చేయాల్సిన అవసరం ఉన్న నేపథ్యంలో అహుడా పరిధిలో అవసరమైన ల్యాండ్ బ్యాంక్ ని ఎక్కువగా గుర్తించాలని ఇన్చార్జి కలెక్టర్ ఆదేశించారు. అలాగే ఎం ఐ జి లేఔట్ లలో జరిగిన అభివృద్ధి పనుల గురించి ఆరా తీశారు.



అనంతపురం, మడకశిర, కళ్యాణ్ దుర్గం, గుత్తి, పుట్టపర్తి హిందూపురం, పెనుగొండ తదితర ప్రాంతాలలో అహుడాకు సంబంధించి చేపట్టిన చర్యలు, ప్రస్తుత స్థితిగతులను అధికారుల ద్వారాఅడిగితెలుసుకున్నారు. ముఖ్యంగా అనుమతులు లేని, క్రమబద్ధీకరణ కానీ ప్లాట్ల రిజిస్ట్రేషన్‌లకు కచ్చితంగా అనుమతి పొందాల్సి ఉంటుందని ఇంచార్జ్ కలెక్టర్ స్పష్టం చేశారు. ఇప్పటికే రిజిస్ట్రేషన్ అయిన ప్లాట్లు నిర్మాణాలకు ఏవైనా అడ్డంకులు ఉంటే తన దృష్టికి తెచ్చిన యెడల వాటి పరిష్కారానికి కృషిచేస్తామన్నారు. అనుమతులేని క్రమబద్ధీకరణ చేసుకొని వారిపై జిల్లా పంచాయతీ అధికారి సమన్వయం చేసుకొని ప్రభుత్వ నిబంధనల మేరకు చర్యలు తీసుకునే విధంగా నోటీసులను జారీ చేయాలన్నారు. నగర, పట్టణ కేంద్రాలలో ప్రజలకు నివాస యోగ్యమైన ప్రాంతాలకు దగ్గరగా భూములను ఎంపిక చేయాలన్నారు. అహుడా భూ సేకరణ లో పెండింగ్ లో ఉన్న పనులను సత్వరమే పూర్తి చేయాలని సూచించారు. అలాగే ఆయా లేఔట్స్ లలో డ్రైనేజీ, రోడ్లు, వాటర్ ట్యాంకు తదితర మౌలిక వసతుల ఏర్పాటుకు చర్యలు తీసుకోవాలన్నారు. అహుడా, రెవెన్యూ శాఖ సమన్వయంతో పనులను వేగవంతం చేయాలని ఇన్చార్జి కలెక్టర్ ఆదేశించారు. ఈ సమావేశంలో అహుడా కార్యదర్శి రామకృష్ణారెడ్డి, ప్లానింగ్ అధికారి ఇషాక్, ఈ ఈ దుష్యంత్, జెపిఓ హరీష్, సర్వేయర్ శరత్ బాబు తదితరులు పాల్గొన్నారు.

# ప్రభుత్వ పాఠశాలలను బలోపేతం చేసే బాధ్యత గురువులదే

### - రాష్ట్ర రవాణా, యువజన, క్రీడల శాఖ మంత్రి మండిపల్లి రాంప్రసాద్ రెడ్డి

**అన్నమయ్య బ్యూరో – సూర్య వాస్తవం, జూలై 31:** ప్రభుత్వ పాఠశాలను బలోపేతం చేసే బాధ్యతను గురువులే తీసుకోవాలని రాష్ట్ర రవాణా, యువజన, క్రీడల శాఖ మంత్రి మండిపల్లి రాంప్రసాద్ రెడ్డి పేర్కొన్నారు. రాయచోటి పట్టణ పరిధిలోని అర్చన విద్యా సంస్థల్లో జరుగుతున్న ప్రధానోపాధ్యాయులు, ఉపాధ్యాయుల 4 రోజుల శిక్షణ కార్యక్రమం ముఖ్యఅతిథిగా హాజరైన మంత్రి మండిపల్లి



మాట్లాడుతూ ప్రతి ఉపాధ్యాయుడు ఉత్తమ బోధకుడిగా మారి ప్రభుత్వ పాఠశాలలో చదువుతున్న పేద విద్యార్థులకు విద్యా ప్రమాణాలు పెంచడానికి తమ వంతు కృషి చేయాలన్నారు. రాష్ట్ర ప్రభుత్వం ప్రభుత్వ పాఠశాల బలోపేతానికి అనేక చర్యలు తీసుకుంటోందని, వాటిని చక్కగా అమలు చేసి ప్రతినిత్యం అంకితభావంతో ఉపాధ్యాయులు పనిచేసి ప్రభుత్వ విద్యకు మంచి పేరు తీసుకురావాలన్నారు. ఉపాధ్యాయులు కాలానుగుణంగా కొత్త కొత్త బోధన పద్ధతులను అవలంబిస్తూ విద్యార్థులకు ఉత్తమ బోధన అందించాలన్నారు. అనంతరం నోబుల్ టీచర్ అసోసియేషన్ రాష్ట్ర అధ్యక్షులు కొండూరు శ్రీనివాసరాజు మాట్లాడుతూ రాష్ట్ర ప్రభుత్వం ఉపాధ్యాయుల బదిలీలు,ప్రమోషన్లకు చట్టం తీసుకురావడం హర్షణీయమన్నారు. అలాగే ఇటీవల వ్రాత పరీక్ష నిర్వహించిన డీఎస్సీని వెంటనే చేపట్టి బదిలీల్లో రిలీవర్ రాని ఉపాధ్యాయులకు ఉపశమనం కల్పించాలన్నారు. అలాగే నాలుగు డిఎ లు పెండింగ్ ఉన్నాయని,పిఆర్సి ఇప్పటికే ఆలస్యమైందన్నారు. కావున విద్యాశాఖ మంత్రితో, ముఖ్యమంత్రితో మంత్రిగా మీకు ఉన్న సాన్నిహిత్యం వల్ల వెంటనే చర్చించి వాటి విడుదలకు ప్రయత్నించాలన్నారు. అనంతరం అర్చన విద్యాసంస్థల డైరెక్టర్ మదన్మోహన్ రెడ్డి మాట్లాడుతూ మీ నాలుగు రోజుల శిక్షణ కార్యక్రమాలకు అవసరమైన అన్ని రకాల వసతులు ఏర్పాటు చేయడం జరిగిందని వాటిని సద్వినియోగం చేసుకొని, ఇక్కడ తెలుసుకున్న విషయాలను మీ పరిధిలోని పాఠశాలల్లో విద్యార్థులకు బోధించి ప్రభుత్వ విద్య బలోపేతానికి కృషి చేయాలని కోరారు. ఈ కార్యక్రమంలో టీఎన్‌యుస్ జిల్లా అధ్యక్షులు సంజీవ రెడ్డి, షమీవుల్ల, ప్రధానోపాధ్యాయులు, రీసోర్స్ పర్సన్లు, ఉపాధ్యాయులు పాల్గొన్నారు.

# ఇన్‌ఛార్జి మంత్రికి స్వాగతం పలికిన మేడ విజయ శేఖర్ రెడ్డి

**అన్నమయ్య బ్యూరో – సూర్య వాస్తవం, జూలై 31:** అన్నమయ్య జిల్లా రాజంపేట నియోజకవర్గం ఒంటిమిట్ట జడ్పీటీసీ స్థానం నోటిఫికేషన్ వచ్చిన సందర్భంగా అన్నమయ్య జిల్లా ఇన్చార్జి మినిస్టర్, రోడ్లు, భవనాల శాఖ మంత్రి బిసి జనార్దన్ రెడ్డి ఒంటిమిట్టకు విచ్చేసిన సందర్భంగా మంత్రికి రాష్ట్ర అధికార ప్రతినిది, రాజంపేట టిడిపి నాయకులు మేడా విజయ శేఖర్‌రెడ్డి స్వాగతం పలికారు. అనంతరం మంత్రితో కలిసి సమావేశంలో పాల్గొన్నరు. రాజంపేట నియోజక వర్గంలోని పలు విషయాలను ఆయన దృష్టికి తీసుకెళ్లారు



అదే విధంగా నాయకులు కార్యకర్తలు, అభిమానులు అభిప్రాయాలను ఆయన దృష్టికి తీసుకెళ్లారు. సమస్యలను పరిష్కారానికి తమ వంతు సహాయ సహకారాలు అందించాలని ఇన్చార్జి మంత్రి దృష్టికి తీసుకెళ్లారు రాష్ట్ర అధికార ప్రతినిధి, రాజంపేట టిడిపి నాయకులు శ్రీ మేడా విజయ శేఖర్ రెడ్డితో పాటు ఈ కార్యక్రమంలో ఒంటిమిట్ట మండలంలోని టిడిపి ముఖ్య నాయకులు, కార్యకర్తలు, మేడా అభిమానులు పెద్ద ఎత్తున పాల్గొన్నారు.

# ఏసీబీ వలలో అవినీతి జలగ

**- రూ. 40 వేలు డిమాండ్ - నగదు తీసుకుంటూ పట్టుబడ్డ ఆత్మకూరు ఆర్డీవో ఆఫీసు లోని సీనియర్ అసిస్టెంట్ రమేశ్**



**నంద్యాల - సూర్య వాస్తవం, జూలై 31:** గవర్నమెంట్ ఆఫీసుల్లో కొంతమంది ఉద్యోగులు తమ వక్రబుద్ధి చూపిస్తూనే ఉన్నారు. నిరుపేదలు పనికోసం ప్రభుత్వ కార్యాలయం మెట్లెక్కితే చాలు.. పైసల కోసం పట్టుబడుతున్నారు. ఒక్కో పనికి ఒక్కో రేటును ఫిక్స్‌చేసి మరీ వసూళ్లకు పాల్పడుతున్నారు. లంచం తీసుకోవడం తప్పు అని తెలిసి కూడా కొందరు పాపపు సొమ్ము కోసం పాకులాడుతు అప్పన్నంగా అందినాకాడికి దోచేస్తున్నారు. కొన్ని సమయాల్లో కథ అడ్డం తిరిగి జైలుకు కూడా వెళ్తున్నారు. అసలు వివరాల్లోకి వెళితే... నంద్యాల జిల్లా ఆత్మకూరు ఆర్డీవో కార్యాలయంలో పని నిమిత్తం ఓ వ్యక్తి కాళ్లు అరిగేలా తిరిగారు. అయితే పని జరగలేదు. దీంతో మరో మార్గం ఉందని, రూ. 40 వేలు ఇస్తే పని పూర్తి అవుతుందని సదరు వ్యక్తికి సీనియర్ అసిస్టెంట్ రమేశ్ సలహా ఇచ్చారు. అయితే లంచం ఇచ్చుకోలేక ఏసీబీ అధికారులను ఆ వ్యక్తి ఆశ్రయించారు. దీంతో సీనియర్ అసిస్టెంట్ రమేశ్‌ను పథకం ప్రకారం పట్టుకున్నారు. బాధితుడి నుంచి లంచం తీసుకుంటుండగా సదరు అధికారిని ఏసీబీ అధికారులు రెడ్ హ్యాండెడ్‌గా పట్టుకుని శాఖా పరమైన చర్యలకు ఆదేశించారు.

# పర్యావరణ పరిరక్షణ ప్రతి ఒక్కరి బాధ్యత

**- డీఈఓ సుబ్రమణ్యం వెల్లడి**



**అన్నమయ్య బ్యూరో - సూర్య వాస్తవం, జూలై 31:** పర్యావరణ పరిరక్షణ ప్రతి పౌరుని బాధ్యతని జిల్లా విద్యాశాఖాధికారి సుబ్రహ్మణ్యం అన్నారు. గురువారం ఉదయం డైట్ మైదానంలో 175 మొక్కలను నాటే కార్యక్రమాన్ని ప్రారంభించిన అనంతరం ఆయన మాట్లాడుతూ రోజురోజుకీ కాలుష్యం పెరిగిపోతున్న ప్రస్తుత తరుణంలో మొక్కల పెంపకం అత్యవసరమని దానికోసం ప్రతి విద్యార్థి ఒక మొక్కను పెంచవలసిన బాధ్యత ఉందన్నారు. రోజురోజుకీ భూతాపం పెరిగిపోతుందని దాన్ని తగ్గించడానికి ప్రపంచవ్యాప్తంగా మొక్కలు పెంచవలసిన అవసరం ఉందన్నారు. మన ప్రాథమిక బాధ్యతలో భాగంగా ప్రతి ఇంటి చుట్టూ మొక్కలకు కొంచెం స్థలం వదిలివేసి ఇంటి నిర్మాణం చేసుకోవాలని అలాగే రోడ్ల వెంబడి , పాఠశాలల్లో మరియు బంజరు భూములలో మొక్కలను విరివిగా నాటి వాటిని సంరక్షించాల్సిన బాధ్యత ఉందన్నారు. రాబోయే తరాల ఆశలని, ఆకాంక్షలని అవసరాలని తీర్చాలంటే మనం మరింత బాధ్యతగా వ్యవహరించాల్సిన అవసరం ఉందన్నారు. శిలాజ ఇంధనాలు వాడకం తగ్గించి వాటి స్థానంలో సౌర శక్తి బయోగ్యాస్ లాంటి ఇంధనాలని వాడాల్సినటువంటి అవసరం ఉందన్నారు. ఈ కార్యక్రమంలో డైట్ సీనియర్ లెక్చరర్ మడితాటి నరసింహారెడ్డి, అధ్యాపకులు ఉషా మాధురి, గిరిబాబు యాదవ్, శ్రీనివాసులు, మోహన్ నాయక్, కలీముల్లా, శివ ప్రసాద్, ఛాత్రోపాధ్యాయులు, తదితరులు పాల్గొన్నారు.


# మంత్రి సోదరుడి దౌర్జన్యం....!

**- డ్యూటీలో ఉన్న కానిస్టేబుల్ చెంప చెళ్లుమనిపించిన మంత్రి సోదరుడు**



**నంద్యాల - సూర్య వాస్తవం, జూలై 31:** బనగానపల్లెలో టీడీపీ మంత్రి బీసీ జనార్ధన్ రెడ్డి సోదరుడు మదన భూపాల్ రెడ్డి తీరు వివాదానికి దారి తీసింది. బనగానపల్లెలో డ్యూటీ లో ఉన్న జశ్వంత్ అనే కానిస్టేబుల్?పై మంత్రి సోదరుడు చేయి చేసుకు న్నాడు. స్వామి వారి దర్శనానికి లోపలికి పంపించాలని మదన భూపాల్ రెడ్డి సదరు కానిస్టేబుల్?తో వాదనకు దిగాడు. ఆలయంలో భక్తులు ఎక్కువగా ఉండటంతో భద్రతా కారణాల రీత్యా ప్రస్తుతం లోపలికి అనుమతించడం కుదరదని కానిస్టేబుల్ జశ్వంత్ ఉన్న విషయం మదన భూపాల్ రెడ్డికి వివరించాడు.అయినా సరే.. కానిస్టేబుల్ చెప్పిన విషయాన్ని ఏమాత్రం అర్థం చేసుకోకుండా అతనిని నోటికొచ్చినట్లు తిడుతూ.. బీసీ జనార్ధన్ రెడ్డి సోదరుడినని, తనను ఆపడం ఏంటని కోపంతో ఊగిపోతూ కానిస్టేబుల్ చెంప చెళ్లుమనిపించాడు. అక్కడే ఉన్న కొందరు వీడియో తీసి సోషల్ మీడియాలో అప్ లోడ్ చేయడంతో విషయం బయటికొచ్చింది. కానిస్టేబుల్ జశ్వంత్ తనపై జరిగిన దాడికి నిరసన తెలిపాడు. మదన భూపాల్ రెడ్డికి కఠిన చర్యలు తీసుకోవాలని కోరాడు.

# బేపారి బషీర్ ఖాన్ కుటుంబాన్ని పరామర్శించిన ఎమ్మెల్సీ సి.రామచంద్రయ్య



**రాయచోటి - సూర్య వాస్తవం, జూలై 31:** ఇటీవల అనారోగ్యంతో మృతి చెందిన పెద్దాయన రాయచోటి సీనియర్ మైనారిటీ నేత బేపారి బషీర్ ఖాన్ కుటుం బాన్ని గురువారం మాజీ మంత్రి, పార్లమెంట్ సభ్యులు, ఎమ్మెల్సీ సి. రామచంద్రయ్య, రాష్ట్ర ప్రధాన కార్యదర్శి హరిప్రసాద్ లు పరామర్శించి తీవ్ర సంతాపాన్ని వ్యక్తం చేశారు. బషీర్ ఖాన్ కుమారుడు మహమ్మద్ ఖాన్ ను వారి కుటుంబ సభ్యులను కలసి, తమ ప్రగాఢ సానుభూతిని తెలిపారు. బషీర్ ఖాన్ తో తనకు ఉన్న సుదీర్ఘ సంబంధాన్ని ఆయన ఈ సందర్భంగా గుర్తు చేసుకున్నారు. పార్టీకోసం, ప్రజల కోసం ఆయన అందిం చిన సేవలు చిరస్మరణీయ మని అన్నారు. ఈ కార్యక్రమంలో హరిప్రసాద్, రసూల్ ఖాన్, గౌస్ పీర్,జబిఉల్లాతదితరులు పాల్గొన్నారు.

# ఇచ్చిన మాట ప్రకారం మరో హామీ నెరవేరుస్తున్నారు

**- ఆగస్టు 2 న అన్నదాత సుఖీభవ పథకం అమలుపై ఎమ్మెల్యే దగ్గుపాటి హర్షం**

**- సీఎం చంద్రబాబు సింగపూర్ పర్యటన రాష్ట్రానికి ఎంతో మేలు చేయనుంది**

**- ఏపీకి ముఖ్యమంత్రి చంద్రబాబే ఒక బ్రాండ్ అన్న దగ్గుపాటి**



**అనంతపురం క్రైం - సూర్య వాస్తవం, జులై 31:** కూటమి ప్రభుత్వం ఎన్నికల ముందు ఇచ్చిన మాట ప్రకారం మరో కీలకమైన హామీని నెరవేర్చబోతోందని అనంతపురం అర్బన్ ఎమ్మెల్యే దగ్గుపాటి ప్రసాద్ తెలిపారు. అన్నదాత సుఖీభవ పథకాన్ని ఆగస్టు 2వ తేదీ నుంచి అమలు చేస్తుండటంపై ఆయన హర్షం వ్యక్తం చేశారు. ఈ నేపథ్యంలో ఆయన ఒక ప్రకటన విడుదల చేశారు. రైతు కుటుంబం నుంచి వచ్చిన ఆంధ్రప్రదేశ్ ముఖ్యమంత్రి చంద్రబాబు నాయుడు రైతుల కష్టాలు ఏంటో తెలుసన్నారు. ఇప్పటికే వ్యవసాయాన్ని ప్రోత్సహించేం దుకు ఎన్నో రకాల కార్యక్రమాలు చేపట్టారన్నారు. గత ప్రభుత్వం బకాయిలు పెట్టిన వాటిని కూడా ముఖ్యమంత్రి చంద్రబాబు చెల్లించారన్నారు. ఇప్పుడు ఆగస్టు 2వ తేదీన అన్నదాత సుఖీభవ పథకం ద్వారా దాదాపు 46 లక్షల మంది రైతులకు సంవత్సరానికి 20000 రూపాయలు గాను మొదటి విడతగా వారి అకౌంట్లో 7 వేల రూపాయలు నిధులు జమ చేయడం జరుగుతుందన్నారు. ప్రస్తుతం ఖరీఫ్ సీజన్ నడుస్తున్న నేపథ్యంలో రైతులకు ఇది ఎంతగానో ఉపయోగపడుతుందని ఆయన అభిప్రాయపడ్డారు. అన్నదాత సుఖీభవ పథకాన్ని అమలు చేస్తున్నందుకు ముఖ్యమంత్రి చంద్రబాబు, వ్యవసాయ శాఖ మంత్రి అచ్చెన్నాయుడులకు ధన్యవాదాలు తెలియజేశారు.

**సింగపూర్ పర్యటన విజయవంతం పై ఎమ్మెల్యే దగ్గుపాటి హర్షం:** బ్రాండ్ ఏపీ ప్రమోషన్‌లో భాగంగా రాష్ట్రానికి పెట్టుబడులు ఆకర్షించడమే లక్ష్యంగా ముఖ్యమంత్రి చంద్రబాబు చేపట్టిన సింగపూర్ పర్యటన విజయవంతం పై ఎమ్మెల్యే దగ్గుపాటి హర్షం వ్యక్తం చేశారు. జులై 26 వ తేదీన సింగపూర్‌కు సీఎం చంద్రబాబు, మంత్రులు నారా లోకేష్, టీజీ భరత్, నారాయణతో పాటు పలువురు ఉన్నతాధికారులు సింగపూర్ పర్యటనకు వెళ్లారు. సింగపూర్ దేశాధ్యక్షుడితో సీఎం చంద్రబాబు సమావేశమయ్యారు. అలాగే పలు దిగ్గజ సంస్థల ప్రతినిధులు, కంపెనీ సీఈఓలు, పారిశ్రామికవేత్తలతో ఆయన ప్రతినిధి బృందం వరుసగా సమావేశాలు నిర్వహించి ఏపీని ప్రమోట్ చేశారని అన్నారు. ఆ క్రమంలో పెట్టుబడులు పెట్టేందుకు రాష్ట్రంలో ఉన్న అవకాశాలు, వనరులు, ప్రభుత్వం ఇస్తున్న రాయితీలు, పారిశ్రామిక పాలసీ, భూమి లభ్యత తదితర అంశాలను వారికి సీఎం చంద్రబాబు ఉదాహరణగా వివరించి పెట్టుబడిదారులను ఆకర్షించారన్నారు. ఈ పర్యటన వలన ఏపీలో ఉన్న వనరుల గురించి సింగపూర్ ప్రతినిధులకు అర్థమయ్యేలా చేసిందన్నారు. కచ్చితంగా ఇక్కడ పెట్టుబడులు పెడితే ప్రభుత్వ సహకారం ఎలా ఉంటుందన్నది కూడా ముఖ్యమంత్రి చంద్రబాబు వివరించారన్నారు. ఈ పర్యటన నేపథ్యంలో ఏపీకి భారీగా పెట్టుబడులు వచ్చే అవకాశం ఉందన్నారు. ముఖ్యమంత్రి చంద్రబాబు ఏపీకి ఒక బ్రాండ్ అని.. మంత్రి నారా లోకేష్ కూడా రాష్ట్రానికి పెట్టుబడులు తీసుకురావడంలో విశేషంగా కృషి చేస్తున్నారని ఎమ్మెల్యే దగ్గుపాటి ప్రసాద్ పేర్కొన్నారు.

# సాంఘిక సంక్షేమ హాస్టళ్లలోని సమస్యలను పరిష్కరించాలి

**- విద్యార్థులకు మెరుగైన వసతులు కల్పించాలి**

**- వైసీపీ విద్యార్థి విభాగం జిల్లా అధ్యక్షులు దత్త సాయి నియోజకవర్గ అధ్యక్షులు గుమ్మల్ల సాయి కుమార్ రెడ్డి**





**వల్లూరు - సూర్య వాస్తవం, జూలై 31:** ప్రభుత్వ సాంఘిక సంక్షేమ హాస్టల్లో విద్యార్థులు ఎదుర్కొంటున్న సమస్యలు పరిష్కరించి వారికి మెరుగైన వసతులు కల్పించాలని, అక్కడ ఉన్నటువంటి పరిస్థితుల పై సంబంధిత అధికారులు హాస్టలను ఎప్పటికప్పుడు తనిఖీలు నిర్వహించి విద్యార్థుల సమస్యలు పరిష్కరించాలని వైఎస్ఆర్సిపి విద్యార్థి విభాగం జిల్లా అధ్యక్షులు దత్త సాయి నియోజకవర్గ విద్యార్థి విభాగం అధ్యక్షులు గుమ్మల్ల సాయికుమార్ రెడ్డిలు తెలిపారు. మాజీ ముఖ్యమంత్రి వైయస్ జగన్మోహన్ రెడ్డి పిలుపుమేరకు రాష్ట్రవ్యాప్తంగా సంక్షేమ హాస్టల్లో బాట కార్యక్రమంలో భాగంగా ఇప్పటికే కమలాపురం నియోజకవర్గం లోని బీసీ, ఎస్సీ, ఎస్టీ హాస్టల్లను సందర్శించడం జరిగిందని వారు అన్నారు. అందులో భాగంగా బుధవారం రాత్రి వల్లూరులోని ప్రభుత్వ సాంఘిక సంక్షేమ వసతి గృహాన్ని పరిశీలించి అక్కడ విద్యార్థులతో వారి సమస్యలను అడిగి తెలుసుకోవడం జరిగిందన్నారు. ఈ సందర్భంగా వారు హాస్టల్ విద్యార్థుల సమస్యల గురించి మాట్లాడుతూ, ప్రభుత్వ సాంఘిక సంక్షేమ బాలుర వసతి గృహంలో టాయిలెట్ల శుభ్రత లోపించిందని అక్కడ ఉన్న టాయిలెట్లు సక్రమంగా శుభ్రపరచక పోవడంతో దుర్వాసన వెదజల్లుతున్నదని, అదేవిధంగా వాటర్ ట్యాంకు దానికి సంబంధించిన పైపులైన్లు కుళాయిలు కూడా సక్రమంగా లేవని దీంతో విద్యార్థుల ఇక్కట్లు అంతా ఇంత కాదని దీనిపై అధికారులు స్పందించాల్సిన అవసరం ఎంతైనా ఉందన్నారు. ఇక్కడ సమస్యలు ఎక్కువగా తిష్ట వేశాయని ఉన్నాయని వారు తెలియజేశారు, హాస్టల్ భవనానికి సంబంధించి కిటికీలకు మెస్సులు లేకపోవడంతో దోమల బెడద ఎక్కువైందని దీని ద్వారా విద్యార్థులకు విష జ్వరాలు ప్రబల్లే అవకాశం ఉందని వారు ఆందోళన వ్యక్తం చేశారు. అంతేకాకుండా హాస్టల్కు సంబంధించిన మెయిన్ బోర్డు, మెను కు సంబంధించిన బోర్డులు కూడా లేకుండా పోయాయని ఇక్కడ సిబ్బంది ఇలాంటి సమస్యలపై దృష్టి పెట్టకపోవడం బాధాకరమన్నారు. అదే విధంగా హాస్టల్ కు సంబంధించిన ప్రహరి గోడ కూలిపోవడం జరిగిందని రాత్రిపూట ఏవైనా విషపురుగులు హాస్టల్లోనికి పరిస్థితి ఏంటని వారు సంబంధిత అధికారులను ప్రశ్నించారు .ప్రభుత్వం విద్యార్థులకు నాసిరకమైన బ్యాగులు ఇవ్వడం వలన ఇప్పటికే ఆ బ్యాగులు చిరిగిపోవడం జరిగిందని పాఠశాలలు తెరిచి రెండు నెలలు గడవకముందే బ్యాగులు చిరిగిపోవడం ఏంటని ఇది విద్యార్థుల భవిష్యత్తుకు సంబంధించి ప్రభుత్వ నిర్లక్ష్యమే కారణమని వారు ప్రభుత్వ విధానాలను తప్పు పట్టారు. హాస్టల్ వసతి గృహాలలో ఎక్కువగా పేద విద్యార్థులే ఉంటారని అక్కడ ఆ విద్యార్థులకు బోధనతోపాటు మెరుగైనటువంటి వసతులు కల్పించడం ప్రభుత్వ బాధ్యత అని అలాంటిది ప్రభుత్వ హాస్టల్లో కొరవడిన సమస్యలపై ఎందుకు పట్టించుకోవడంలేదని ప్రభుత్వ తీరుపై వారు మండిపడ్డారు. విద్యా వ్యవస్థలో పెను మార్పులు తీసుకువచ్చామని గొప్పలు చెప్పుకోవడం కాదు, క్షేత్రస్థాయిలో విద్యార్థులు ఎదుర్కొంటున్న సమస్యలను ప్రత్యక్షంగా చూస్తే అర్థమవుతుందని వారు విద్యార్థుల సమస్యలపై ప్రభుత్వం అవలంబిస్తున్న విధానాన్ని తప్పు పట్టారు. ప్రభుత్వం పేద విద్యార్థులు చదువుకునే హాస్టల్లను ఎప్పటికప్పుడు తనిఖీ చేస్తే అక్కడ ఉన్న విద్యార్థుల బాధలు వారి సమస్యలు అర్థమవుతాయని వారన్నారు సరే సరే. హాస్టల్ల లోని విద్యార్థులు అరకొర సదుపాయాలతో తీవ్ర ఇబ్బందులు ఎదుర్కోవడం జరుగుతుందని అక్కడి విద్యార్థులు వాపోడం జరిగిందని ఆయన తెలిపారు. అంతేకాకుండా అక్కడి సమస్యలను విద్యార్థులను అడిగి తెలుసుకుని సమగ్రంగా ఆ సమస్యలను అధ్యయనం చేయడం జరిగిందని వారు తెలియజేశారు. పేద విద్యార్థులను దృష్టిలో ఉంచుకొని ప్రభుత్వం వారికి మెరుగైన వసతులు కల్పించాలనే సంకల్పంతో విద్యా వ్యవస్థను మరింత పటిష్టం చేయడం జరుగుతుందని చెబుతున్నదని అయితే అది సక్రమంగా కార్యరూపం దాల్చడం లేదని మాటలకే పరిమితం అయినదే తప్ప, విద్యార్థులకు ఒరిగిందేమీ లేదని ఆయన ప్రభుత్వ తీరును తప్పు పట్టారు.ఇక్కడే కాదు ప్రతి చోట ప్రభుత్వ హాస్టల్లలో ఉండే సమస్యలతో విద్యార్థులు సతమతమవుతున్నారని ఈ సమస్యలను అధికారుల దృష్టికి తీసుకు వెళ్లాలన్న వారు భయందోలనకు గురవుతున్నారని వారు తెలిపారు. తర్వాత తమను ఏమైనా అంటారని వారు భయపడుతున్నారని ఈ విషయాన్ని తమ దృష్టికి తీసుకురావడం జరిగిందని వారు తెలిపారు. అధికారులు హాస్టలను తనిఖీ చేసి అక్కడ విద్యార్థుల సమస్యలను అడిగి తెలుసుకుని వారి సమస్యలను పరిష్కరించే దిశగా ప్రయత్నం చేయాలని వారు సంబంధిత అధికారులను కోరుతున్నామని తెలిపారు. హాస్టళ్లకు సంబంధించిన విషయాలను విద్యార్థి విభాగ నాయకులకు చెబితే వారిని అక్కడ సిబ్బంది ఏ విధంగానైనా ఇబ్బంది పెట్టే అవకాశం ఉందని ఈ విషయాలు విద్యార్థులు క్షుణ్ణంగా తమకు తెలియజేశారని వారు అన్నారు. అధికారులు సమస్యలపైనే కాకుండా, విద్యార్థులతో మమేకమై వారి కష్టసుఖాలను అడిగి తెలుసుకున్నప్పుడు వారి సమస్యలు చెప్పడం జరుగుతుందని అధికారులు ఆ దిశగా ప్రయత్నాలు చేయడం లేదని ఇది సరైన పద్ధతి కాదని ఇప్పటికైనా అధికారులు స్పందించి విద్యార్థుల సమస్యలను పరిష్కరించి వారికి మెరుగైన విద్యను అందించే దిశగా కృషి చేయాలని వారు తెలిపారు. ఈ కార్యక్రమంలో వైయస్సార్సీపి విద్యార్థి విభాగం అధ్యక్షులు చాంద్ భాషా, సుబ్బారెడ్డి తదితరులు పాల్గొన్నారు.

# సీపీఐ రాష్ట్ర ప్రధాన కార్యదర్శిని కలిసిన ప్రకృతి వ్యవసాయ సిబ్బంది



**ప్యాపిలి - సూర్య వాస్తవం, జూలై 31:** భారత కమ్యూనిస్టు పార్టీ నంద్యాల జిల్లా 2 వ మహాసభల సందర్భంగా డోన్ పట్టణానికి విచ్చేసిన సిపిఐ రాష్ట్ర ప్రధాన కార్యదర్శి మాజీ ఎమ్మెల్యే కె. రామకృష్ణ ను ప్రకృతి వ్యవసాయ విభాగంలో పనిచేస్తున్నటువంటి సిబ్బంది బుధవారం కలవడం జరిగింది. ఈ సందర్భంగా వారు ఆయనకు రాష్ట్ర వ్యాప్తంగా ప్రకృతి వ్యవసాయ విభాగం ఆర్ వై ఎస్ ఎస్ సంస్థలో పనిచేస్తున్నటువంటి ఉద్యోగులు ఎదుర్కొంటున్న సమస్యలు,పెండింగ్ వేతనాల విడుదలపై వినతిపత్రం అందించి వారి సమస్యల గురించి మాట్లాడడం జరిగింది. వారి సమస్యను పూర్తిగా విన్న సిపిఐ రాష్ట్ర ప్రధాన కార్యదర్శి కె రామకృష్ణ స్పందిస్తూ తక్షణమే ఈ విషయంపై రాష్ట్ర ముఖ్యమంత్రి చంద్రబాబు నాయుడు కి,వ్యవసాయ ప్రిన్సిపల్ సెక్రటరీ, ఆర్ వై ఎస్ ఎస్ ఈవీసీ,సీఈఓ లతో మాట్లాడుతానని, అదేవిధంగా వారి సమస్యలను లెటర్ ద్వారా ప్రభుత్వ పెద్దలకు అందిస్తానని హామీ ఇవ్వడం జరిగింది. ఈ కార్యక్రమంలో ఏపీ ప్రకృతి వ్యవసాయ ఎంప్లాయిస్ యూనియన్ ఎఐటియుసి రాష్ట్ర ప్రధాన కార్యదర్శి ఎం రమేష్ బాబు, నంద్యాల జిల్లా ప్రధాన కార్యదర్శి రామ మద్దయ్య,రామాంజనేయులు, కుళ్ళాయిస్వామి, అశోకు, రవీంద్ర రఘురామయ్య, మనోహర్ తదితరులు పాల్గొన్నారు.


# ఆగస్టు 2న అన్నదాత సుఖీభవ

## - ప్రజలందరూ సంతృప్తి చెందేలా అధికారులు, సిబ్బంది సేవలందించాలి: జిల్లా కలెక్టర్ శ్రీధర్ చామకూరి



**అన్నమయ్య బ్యూరో- సూర్యవాస్తవం, రాయచోటి, జూలై 31:** ఆగస్టు 2న అన్నదాత సుఖీభవ పీఎం కిసాన్ కార్యక్రమం నిర్వహణకు సిద్ధంగా ఉండాలని, ప్రజలందరూ సంతృప్తి చెందేలా అధికారులు మరియు సిబ్బంది సేవలందించాలని, జిల్లా కలెక్టర్ శ్రీధర్ చామకూరి అధికారులను ఆదేశించారు. గురువారం సాయంత్రం అమరావతిలోని సచివాలయం నుండి రాష్ట్ర ముఖ్య మంత్రి వర్యులు నారా చంద్రబాబు నాయుడు, రాష్ట్ర ప్రభుత్వ ప్రధాన కార్యదర్శి విజయానంద్ .... అన్నదాత సుఖీభవ - పీఎం కిసాన్, పేదరికం లేని సమాజం-పి-4 కార్యక్రమం, ఐ విఆర్ఎస్ ద్వారా ప్రజల నుండి అభిప్రాయాల సేకరణ, తదితర అంశాలపై అన్ని జిల్లాల కలెక్టర్లతో వీడియో కాన్ఫరెన్స్ ద్వారా సమీక్ష సమావేశాన్ని నిర్వహించారు. రాయచోటి కలెక్టరేట్ లోని వీడియో కాన్ఫరెన్స్ హాల్ నుండి జిల్లా కలెక్టర్ శ్రీధర్ చామకూరి, జిల్లా సంయుక్త కలెక్టర్ ఆదర్శ రాజేంద్రన్,వివిధ శాఖల జిల్లా అధికారులు హాజరయ్యారు. సందర్భంగా రాష్ట్ర ముఖ్యమంత్రివర్యులు అన్నదాత సుఖీభవ పీఎం కిసాన్ కార్యక్రమం పై మాట్లాడుతూ ఆగస్టు రెండున రైతుల ఖాతాలలో నగదు బదిలీ కార్యక్రమం జరుగుతుందని అన్ని జిల్లాల కలెక్టర్లు సిద్ధంగా ఉండాలని పేర్కొన్నారు. రాష్ట్ర ప్రభుత్వ ప్రధాన కార్యదర్శి మాట్లాడుతూ.... రాష్ట్ర ముఖ్యమంత్రివర్యులు నారా చంద్రబాబు నాయుడు గారు పి 4 కార్యక్రమాన్ని ఎంతో ప్రతిష్టాత్మకంగా తీసుకున్నారని మార్గదర్శి బంగారు కుటుంబాలను మ్యాప్ చేసే ప్రక్రియను వేగవంతం చేసి ఆగస్టు 15 కల్లా పూర్తయ్యేలా చూడాలన్నారు. ప్రజల నుండి అభిప్రాయాలను సేకరించిన వాటిపై సమీక్షిస్తూ అన్నా క్యాంటీన్లలో ఆహారం నాణ్యత క్యాంటీన్ నిర్వహణ మునిసిపాలిటీ లలో చెత్త సేకరణ మహిళలకు పోలీసులు అందించే భద్రత మాదకద్రవ్యాల సమస్య లేకుండా చేయడం వంటి అంశాలలో ప్రజలందరూ సంతృప్తి చెందేలా చర్యలు తీసుకోవాలన్నారు. కేంద్ర మరియు రాష్ట్ర ప్రభుత్వాలు సంయుక్తంగా చేపట్టిన నీటి వనరుల మరమ్మత్తు పునరుద్ధరణ కార్యక్రమం లో జిల్లాలలోని నీటి వనరుల సంరక్షణకు చర్యలు చేపట్టాలని ఆదేశించారు.

అనంతరం జిల్లా కలెక్టర్ శ్రీధర్ చామకూరి రాష్ట్ర ప్రభుత్వ ప్రధాన కార్యదర్శి ఇచ్చిన సూచనలు మేరకు సంబంధిత శాఖల వారు చర్యలు తీసుకోవాలని ఆదేశించారు.




# అనారోగ్యంతో మాజీ సర్పంచ్ మృతి

## - పలువురు ప్రముఖులు రాజారెడ్డి భౌతికయానికి నివాళులు



**లక్కిరెడ్డిపల్లి -సూర్య వాస్తవం జూలై 31:** మండలంలోని మద్దిరేవుల గ్రామం మాజీ సర్పంచ్, మాజీ డిసిసిబి డైరెక్టర్ మద్దిరేవుల రాజారెడ్డి (75) అనారోగ్యంతో బెంగళూరు ఆసుపత్రిలో చికిత్స పొందుతూ గురువారం మృతి చెందినట్లు బంధువులు తెలిపారు.రాజారెడ్డి నిత్యం ప్రజల్లో మమేకం అయ్యి ప్రజా సేవకే అంకితం అయ్యి గ్రామంలో మంచి పేరు ప్రఖ్యాతులు సంపాదించుకున్నారన్నారు.అందరిని ఆప్యాయంగా పలకరించే రాజారెడ్డి మృతి గ్రామంలో విషాదఛాయలు అలుముకున్నాయి.శుక్రవారం ఉదయం 9 గంటలకు స్వగ్రామం అయిన మద్దిరేవుల రెడ్డివారిపల్లి లో రాజారెడ్డి అంత్యక్రియలు నిర్వహించనున్నట్లు కుటుంబ సభ్యులు తెలిపారు.

# దివ్యాంగులకు వినికిడి యంత్రాల కోసం దరఖాస్తులు చేసుకోండి

**లక్కిరెడ్డిపల్లి -సూర్య వాస్తవం, జూలై 31 :** మండలంలోని దివ్యాంగులు వినికిడి యంత్రాల కోసం దరఖాస్తులు చేసుకోవాలని దివ్యాంగుల సంఘం జిల్లా అధ్యక్షుడు చంద్రశేఖర్ ఒక ప్రకటనలో తెలిపారు. దివ్యాంగులు దారిద్ర రేఖ దిగువన ఉన్నవారు వారి భౌతిక అవసరాలను బట్టి సహాయ ఉపకారములు భారత ప్రభుత్వ కృత్రిమ అవయవాల తయారీ సంస్థ దివ్యాంగలకు పరీక్ష నిర్వహించి అవసరమైన వినికిడి యంత్రాలను అందజేస్తుందని ఆయన తెలిపారు. చేతి కర్రలు , వాకర్లు, మూడు కాళ్ల వాహనాలు చేతి కర్రలు, నాలుగు కాళ్ల చేతి కర్రలు, చందకరలు, వీల్ చైర్లు, తోపు బండ్లు , బ్యాటరీ సైకిల్ లు, మూడు చక్రాల సైకిల్లు, కృత్రిమ అవయవాలను అందిస్తారని అందుకోసము దివ్యాంగులు దరఖాస్తులు చేసుకోవచ్చున్నారు. ఈ నెల ఆగస్టు 6వ తేదీన లక్కిరెడ్డిపల్లి జడ్పీ ఉన్నత పాఠశాలలో ఢిల్లీ బృందం పరీక్షలు నిర్వహిస్తారని , వీరు ఎంపిక పట్ల వెంటనే వారంలోపు వినికిడి యంత్రాలను అందజేస్తారని వారు తెలియజేశారు. ప్రతి వికలాంగుడు వినికిడి యంత్రాలను సద్వినియోగం చేసుకోవాలని 6వ తేదీ అందరూ హాజరుకావాలని ఆయన కోరారు.

# 3న జిల్లాకు సీఐటీయూ రాష్ట్ర అధ్యక్షులు ఏవీ నాగేశ్వరావు రాక



**అన్నమయ్య బ్యూరో -సూర్య వాస్తవం, జూలై 31:** ఆగస్టు నెల 3 వ తేదీ సీఐటీయూ రాష్ట్ర అధ్యక్షులు ఏ వి నాగేశ్వరావు అన్నమయ్య జిల్లా కేంద్రం రాయచోటికి వస్తున్నట్లు సీఐటీయూ జిల్లా ప్రధాన కార్యదర్శి ఏ. రామాంజులు తెలిపారు.గురువారం స్థానిక సీఐటీయూ కార్యాలయంలో జరిగిన విలేకరుల సమావేశంలో ఆయన మాట్లాడుతూ...అన్నమయ్య జిల్లాలో దాదాపు 4 లక్షల పై చిలుకు కార్మికులున్నారని వీరు నిత్యం ఎదుర్కొంటున్న సమ స్యల మీద చర్చించడానికి, సీఐటీయూ విస్తరణకు, బలోపేతానికి జిల్లా సీఐటీయూ శ్రేణులకు దిశా నిర్దేశం చేయడం ప్రభుత్వం అనుసరిస్తున్న కార్మిక వ్యతిరేక విధానాలను ఎలా ఎదుర్కోవాలి, ఐక్య పోరాటాలు ప్రతిఘటన, భవిష్యత్ కర్తవ్యాలను డిసెంబర్ 31 నుండి జనవరి 4 వరకు విశాఖ పట్నంలో జరుగుతున్న సీఐటీయూ జాతీయ మహా సభలలో చర్చించాల్సిన అంశాలను ఏవి నాగేశ్వరావు గారు వివరిస్తారని కనుక జిల్లా లోని సమగ్ర శిక్ష ఉద్యోగులు, ఏపీఎండీసీ ఉద్యోగులు, ఆప్కాస్ ఉద్యోగులు, 104,108, కాంట్రాక్టు ఔట్ సోర్సింగ్ ఉద్యోగులు, విద్యుత్ అంగన్వాడీ ఆశా మధ్యాహ్నం భోజనం సంఘమిత్ర లు, గ్రామ పంచాయతీ, గ్రామ సేవకులు మున్సిపల్ వర్కర్స్, బీడీ, ఆటో, హమాలీ, బిల్డింగ్,ఇన్సూరెన్స్, పోస్టల్ బి యస్ యన్ యల్, ప్రవేట్ స్కూల్ టీచర్స్, ప్రకృతి వ్యవసాయ ఉద్యోగులు, అందరూ పాల్గొని జయప్రదం చేయాలని కోరారు.ఈ కార్యక్రమంలో సీఐటీయూ జిల్లా ఉపాధ్యక్షులు ఏ. వి రమణ మున్సిపల్ యూనియన్ జిల్లా అధ్యక్షులు బీవీ రమణ యునైటెడ్ ఎలక్ట్రిసిటీ కాంట్రాక్టు వర్కర్స్ యూనియన్ డిస్కమ్ ప్రెసిడెంట్ కె సుబ్రహ్మణ్యం రాజు యల్ ఐసి సంఘం ప్రెసిడెంట్ ఆదినారాయణ రెడ్డి కాయల. విశ్వనాథ్ కళ్యాణ్ తదితరులు పాల్గొన్నారు.

# రాయచోటిలో ప్రభుత్వ శిక్షణా కార్యక్రమాలకు అర్చన విద్యాసంస్థల వసతులు ఆదర్శం

## - రాష్ట్ర మంత్రి మండిపల్లి రాంప్రసాద్ రెడ్డి





**రాయచోటి-సూర్య వాస్తవం,జులై 31:** రాయచోటిలోని అర్చన విద్యాసంస్థలు ప్రభుత్వ శిక్షణా కార్యక్రమాల నిర్వహణకు అనువైన వేదికగా నిలుస్తున్నాయని రాష్ట్ర మంత్రి రాంప్రసాద్ రెడ్డి అన్నారు. అర్చన విద్యాసంస్థలు అత్యాధునిక వసతులతో, సమగ్ర మౌలిక సదుపాయాలతో ప్రభుత్వ శిక్షణా కేంద్రాలకు ఒక ఆదర్శంగా నిలుస్తున్నాయి. ఇక్కడి వాతావరణం, శిక్షణా మాదిరులు, సాంకేతిక వనరులు ఎంతో ప్రోత్సాహకరంగా ఉన్నాయన్నారు. **మంత్రి రాంప్రసాద్ రెడ్డికి ఘన స్వాగతం పలికిన అర్చన బిఎస్సీ నర్సింగ్ విద్యార్థులు:**

మంత్రి రామ్ ప్రసాద్ రెడ్డికి అర్చన విద్యా సంస్థల కరెస్పాండెంట్ డా పాపిరెడ్డి మదన మోహన్ రెడ్డి ఆధ్వర్యంలో ఆ విద్యా సంస్థల బిఎస్సీ నర్సింగ్ విద్యార్థులు ఘన స్వాగతం పలికారు అర్చనబి ఎస్సీ నర్సింగ్, ఎం ఎల్ టి, వెటర్నరీ విద్యార్థులచే గ్రూప్ ఫోటోను మంత్రి దిగారు. కార్యక్రమంలో పాల్గొన్న అర్చన విద్యాసంస్థల కరెస్పాండెంట్ డా పాపిరెడ్డి మదన మోహన్ రెడ్డి,నోబుల్ టీచర్స్ అసోసియేషన్ రాష్ట్ర అధ్యక్షుడు శ్రీనివాసరాజు, తదితరులు పాల్గొన్నారు.


# ఉచిత వైద్య శిబిరాన్ని ఏర్పాటు చేసిన మున్సిపల్ కమిషనర్



**గుత్తి -సూర్య వాస్తవం, జూలై 31:** గుత్తి మున్సిపాలిటీ పరిధిలో మున్సిపల్,సిబ్బంది, కార్మికులు , వారి కుటుంబ సభ్యుల కోసం ఉచిత వైద్య శిబిరాన్ని మంగళవారంని ర్వహించారు.మున్సిపల్ కమిషనర్ జబ్బార్ మియా మున్సిపల్ చైర్మన్ వన్నూర్భీ ఆధ్వర్యంలో ఈ శిబిరం నిర్వహించబడింది. కార్యక్రమాన్ని కర్నూల్ కి చెందిన ఒ మిని హాస్పిటల్ సిబ్బంది సహకారంతో చేపట్టారు.ప్రము ఖ కార్డియాలజిస్ట్ డాక్టర్ ఇం దు ప్రకాష్ రెడ్డి,ఎమర్జెన్సీ మె డికల్ నిపుణుడు డాక్టర్ సం తోష్ నాయక్ నేతృత్వంలో బీపీ, షుగర్,ఈసీజీ, 2డి ఇకో వంటి ముఖ్యమైన పరీక్షలు నిర్వహి ంచారు. సిబ్బంది కా ర్మికులు తమ కుటుంబాల ను మరిచి ప్రజాసేవలో నిమగ్నమై ఉంటారని,వారి ఆరో గ్య పరిరక్షణ కోసం ఈ ఉచి త వైద్య శిబిరాన్ని ఏర్పాటు చేసినట్టు మున్సిపల్ కమిష నర్ జబ్బార్ మియా,చైర్మన్ వన్నూర్ భీ తెలిపారు.వైద్య పరీక్షల అనంతరం ఫలితాల ఆధారంగా మందుల విని యోగం,అవసరమైన వైద్య సలహాలను డాక్టర్లు అందించారు. 2డి ఇకో నిపుణురా లు జ్యోతి,ఈసీజీ నిపుణు లు సింధు,కోఆర్డినేటర్ పృ థ్వీ,మార్కెటింగ్ మేనేజర్ మహేష్ తదితరులు వైద్య సే వలందించారు.కార్యక్రమంలలో మున్సిపల్ మేనేజర్ రాంబాబు,డి.ఈ.ఈ హేమచంద్ర, ఆర్.ఓ.సతీష్, శానిటరీ ఇన్ స్పెక్టర్ మహబూబ్ బాషా,ప ట్టణ ప్రణాళిక విభాగ సూప ర్ సూపరవైజర్ మారుతి ప్ర సాద్,సర్వేయర్ దినేష్ రెడ్డి మహిళా మున్సిపల్ సిబ్బం ది,ఇంజనీరింగ్,పారిశుధ్య విభాగాల కార్మికులు పాల్గొ న్నారు.వై.సి.పి.మున్సిపల్ విభాగ అధ్యక్షుడు షఫీ కూ డా కార్యాచరణంలో చురు గ్గా పాల్గొని సిబ్బందికి సహ కరించారు.

# నవోదయం-2 పథకంలో డీఆర్డీఏ రుణాల మంజూరుకు ప్రతిపాదనలు

## - ఏఈఎస్ జోగేంద్ర



**మదనపల్లె -సూర్య వాస్తవం, జూలై 31:** అన్నమయ్య జిల్లాలో నవోదయం -2 పథకం కింద 325 మందికి డీఆర్డీఏ ద్వారా రుణాల మంజూరుకు ప్రతిపా దనలు సిద్ధం చేసినట్లు జిల్లా ఎఈఎస్ జోగేంద్ర మదనపల్లె ప్రోహిబిషన్ అండ్ ఎక్సైజ్ సీఐ భీమలింగ తెలిపారు. గురువారం మదనపల్లె ఎక్సైజ్ పోలీసు స్టేషన్‌లో జోగేంద్ర సీఐతో కలసి మీడియాతో మాట్లాడుతూ... నాటుసారా నిర్మూలన చర్యల్లో భాగంగా జిల్లాలో 71నాటుసారా తయారి గ్రామాలను గుర్తించామన్నారు. ఆందులో 55 గ్రామాల్లో నాటుసారా తయారి కట్టడి చేశామని, డివిజన్లో 309 నాటుసారా విక్రయాలపై కేసులు నమోదు చేసి 208 మందిని అరెస్టు చేసినట్లు తెలిపారు. బెల్టు షాపులు నిర్వహిస్తున్న 30 మందిని అరెస్టు చేశామన్నారు. ఎమ్మార్పీ ధరలకే మద్యం విక్రయిం చేలా ప్రతి దుకాణం వద్ద నిబంధనల ఫ్లెక్సీ బ్యానర్లు ఏర్పాటు చేశామన్నారు. ఉల్లంఘనలు జరిగితే టోల్ ఫ్రీ 14405 నెంబరు ఫోన్ చేసి పిర్యాదు చేయాలన్నారు. ప్రతి దుకాణం వద్ద అలాగే ప్రత్యేక క్యూఆర్ కోడ్ ఏర్పాటు చేశామని, ఇది 'స్కాన్ చేస్తే ఎలాంటి ఫిర్యాదులైనా ఆందులో నమోదు చేస్తే నేరుగా కంట్రోల్రూమ్కు వెళతాయన్నారు. ఆగస్టు 31వ తేదిక జిల్లా అం తటా నాటుసారా రహితంగా తీర్చిదిద్దేలా చర్యలు తీసుకుంటున్నామన్నారు. ఈ కార్యక్రమంలో ఎక్సైజ్ సీఐ భీమలింగ పాల్గొన్నారు.

# భార్య పై భర్త కత్తితో దాడి చేసి హత్యా యత్నం



**మదనపల్లె -సూర్య వాస్తవం,జులై 31:** అనుమానం పెనుభూతమై భార్యను కత్తితో పొడిచి హత్యాయత్నానికి పాల్పడ్డ సంఘటన గురువారం వేకువ జామున జరిగింది. పోలీసుల కథనం మేరకు.. మదనపల్లె బసినికొండలో కాపురం ఉండే కులాయి నాయక్ భార్య ఆర్.సుజాత భాయి(36) అదే ప్రాంతానికి చెందిన వ్యక్తితో సన్నిహితంగా ఉన్నట్లు భర్త గుర్తించాడు. భార్య ప్రవర్తనపై అనుమానం పెంచుకున్నాడు. అర్ధరాత్రి వేళ ఫోన్లో మాట్లాడు తుండగా కత్తితో గొంతు, దొక్కలో పొడిచి హత్యాయత్నానికి పాల్పడ్డాడు. తీవ్రంగా గాయపడ్డ బాధ్యతరాలన్నీ వెంటనే ఇస్తాను జిల్లా ఆస్పత్రికి తరలించి, చికిత్స అనంతరం తిరుపతి రుయాకు రెఫర్ చేశారు. ఘటనపై తాలూకా పోలీసులు కేసు నమోదు చేసి దర్యాప్తు చేస్తున్నట్లు తెలిపారు.

# ప్రతి ఒక్కరూ చట్టాల గురించి తెలుసుకోవాలి

## - పౌర హక్కుల దినోత్సవ సభలో జిల్లా ఎస్పీ వి.రత్న




**కదిరి –సూర్య వాస్తవం, జూలై 31:** ప్రతి వ్యక్తి సమాజంలో స్వేచ్ఛగా సమానత్వంతో జీవించే హక్కు భారత రాజ్యాంగం కల్పించిందని, అందరూ కలిసిమెలిసి ఉండాలని శ్రీ సత్యసాయిజిల్లా ఎస్పీ వి. రత్న సూచించారు. గురువారం సాయంత్రం కదిరి మండలం కాలసముద్రం జిల్లా పరిషత్ పాఠశాలలో పౌర హక్కుల దినోత్సవం సందర్భంగా సివిల్ రైట్స్ డే నిర్వహించారు. ఈ కార్యక్రమానికి జిల్లా ఎస్పీ ముఖ్యఅతిథిగా హాజరయ్యారు. ఈ సందర్భంగా ఎస్పీ మాట్లాడుతూ.. భారత దేశంలో రకరకాల విభిన్నమైన పరిస్థితులు, సంస్కృతులు ఉన్నాయని, అందరూ సమానత్వంగా జీవించే హక్కు భారత రాజ్యాంగం కల్పించిందన్నారు.ప్రజల మధ్య అసమానతలు తొలగిపోయినప్పుడే సామా జిక వివక్ష తొలగిపోతుందని అభిప్రాయపడ్డారు.ప్రభుత్వపరంగా ప్రజలకు ఎలాంటి సౌకర్యాలు ఉన్నాయి అందుకు సమానంగా స్వేచ్ఛగా జీవించడానికి ప్రభుత్వం కల్పించిన పథకాల గురించి ప్రజలకు వివరించారు.నిరక్షరాస్యత, పేదరికంతో వెనుకబడిన ప్రజలకు పౌర హక్కుల పరిరక్షణ గురించి అవగాహన కల్పించాలన్నారు. సమానత్వ హక్కు, స్వేచ్ఛ హక్కు పీడన నిరోధక హక్కు, విద్యాసంస్కృతిక హక్కులను కాపాడుకోవాలంటే పౌరులు భారత రాజ్యాంగంలోని ముఖ్యమైన అంశాలపై అవగాహన కలిగి ఉండాలన్నారు.నేటి సమాజంలో రకరకాల నేరాలు జరుగుతున్నాయని వాటిని ఎలా ఎదుర్కోవాలో వాటి పట్ల మహిళలు చిన్నారులు ఎటువంటి జాగ్రత్తలు తీసుకోవాలో ఎస్పీ గారు సూచించారు. చిన్న వయసులో పిల్లలు సెల్ ఫోన్ వాడడం వల్ల ఎన్నో అనార్థాలకు దారి తీస్తాయన్నారు గ్రామంలో అందరూ కలిసిమెలిసి జీవించాలని కాల సముద్రం గ్రామంలో ఎవరు ఎలాంటి గొడవలకు వెళ్ల కుండా ఉండాలని ఎస్పీ సూచించారు. అంతేగాక తల్లిదండ్రులు తమ పిల్లల నడవడిక ప్రవర్తన పై దృష్టి పెట్టాలన్నారు. పౌరులకు ఎలాంటి సమస్యలు ఉన్నా, అధికారుల దృష్టికి తీసుకురావాలన్నారు. ప్రజలు, ప్రజా ప్రతినిధులు పోలీసులకు సహకరించాలని కోరారు. భారత దేశంలో పౌర హక్కుల పరిరక్షణ కోసం ప్రతి ఒక్కరూ కృషి చేయాల్సిన అవసరం ఉందన్నారు.ఈ సందర్భంగా గ్రామస్తుల అందరి చేత డిఎస్పి ప్రతిజ్ఞ చేయించారు. ఈ కార్యక్రమంలో , డీఎస్పీ శివన్నారాయణ స్వామి, సిఐలు నిరంజన్ రెడ్డి, నాగేంద్ర, ఎస్ఐలు ఉపాధ్యాయులు , గ్రామస్తులు ,మహిళలు విద్యార్థినిలు పోలీసు సిబ్బంది పాల్గొన్నారు.



# అధికారులు నిద్రపోతున్నారా?

## - కౌన్సిల్ సమావేశంలో పారిశుద్ధ్య సమస్యపై కౌన్సిలర్ల ఆగ్రహం

**కదిరి– సూర్య వాస్తవం , జూలై 31:** పట్టణంలో పారిశుధ్య సమస్యపై ప్రజలు అవస్థలు పడుతున్నారు... ప్రజా సమస్యలపై మీకు శ్రద్ధ లేదా? అసలు మీరు ఏం చేస్తున్నారు? నిద్రపోతున్నారా? అంటూ పలువురు కౌన్సిలర్లు అధికారుల తీరుపై ఆగ్రహం వ్యక్తం చేశారు. మున్సిపల్ చైర్ పర్సన్ దిల్ షాదున్నిసా బహావుద్దిన్ అధ్యక్షతన గురువారం మున్సిపల్ కౌన్సిల్ సమావేశం జరిగింది. పారిశుద్ధ్య సమస్యలపై కౌన్సిల్ సమావేశంలో అధికారుల దృష్టికి తీసుకువెళ్లినా ప్రయోజనం లేదని, అధికారులు నిమ్మకు నీరెత్తినట్టు వ్యవహరించడం సరికాదని హెచ్చరించారు, బైపాస్ రోడ్డు ప్రధాన రహదారిలో రోడ్డు డివైడర్ల పక్కన పూల మొక్కలతో సమస్యలు నెలకొన్నాయని వాటిని అడ్డంగా ఉన్న మొక్కలను తొలగించేందుకు చర్యలు తీసుకోవాలని కోరారు ,అంతేకాకుండా పారిశుద్ధ కార్మికుల వాహనాల కోసం కేటాయించిన డీజిల్ అంశాలపై వీలైనంత తొందరగా పరిష్కరించే విధంగా చర్యలు తీసుకోవాలని అధికారులకు ఆదేశాలు జారీచేశారు ఈ కార్యక్రమంలో వైస్ చైర్మన్లు రాజశేఖర్ ఆచారి పర్సన్ సుధారాణి, కౌన్సిలర్లు ఫయాజ్ అలీ ఖాన్, కిన్నెర కళ్యాణ్ కుమార్, మొరిపూరి రాంప్రసాద్, మునిసిపల్ సిబ్బంది తదితరులు పాల్గొన్నారు.


# చిన్నారిని చిదిమేసిన స్కూల్ ఆటో

## - స్కూల్ యజమాన్య ఆటో నిర్లక్ష్యం ఖరీదు

## ....ఓ నిండు ప్రాణం - తల్లి కళ్ల ముందే విషాదం









**గార్లదిన్నె – సూర్య వాస్తవం, జూలై 31:** 'అమ్మా.. బాయ్.. బాయ్..' అంటూ ఉదయం బడికి స్కూల్ కు సంబంధించిన ఆటో లో వెళ్లిన చిన్నారి సాయంత్రం అదే ఆటోలో తిరిగి వచ్చింది. ఆటోలో బిడ్డను చూసి ఆ తల్లి కళ్లలో ఆనందం మెరిసింది. అయితే ఆ ఆనందం క్షణాల్లోనే మాయమైంది. కళ్ల ముందే బిడ్డపై ఆ ఆటో చక్రాలు వెళ్లడంతో ఆ తల్లి తల్లడిల్లింది. ఉదయం బడికెళ్తూ తన బిడ్డ చెప్పిన మాటలను గుర్తు చేసుకుంటూ గుండెలు బాదుకుంది. రక్తపుమడుగులో తడిసి విగతజీవిగా మారిన కుమార్తెను చూసి కన్నీరు మున్నీరుగా విలపించింది. ఈ విషాద ఘటన గార్లదిన్నె మండలం కల్లూరు ఆర్ఎస్ కొండ కింద కొట్టాలలో చోటు చేసుకుంది.... కల్లూరు గ్రామానికి చెందిన టి వెంకట్ నాయుడు, నాగ సునీత కూతురు తనుజ (9 ) సరస్వతి శిశు మందిరంలో 4వ తరగతి చదువుతుంది ఎప్పటికీ లాగానే స్కూల్ ముగించుకొని ఇంటికి వెళ్లే సమయంలో ఆటో నుండి దిగుతుండడంతో ఆటో డ్రైవర్ అజాగ్రత్త వల్ల జారిపడి తనుజ ఆటో చక్రాల కింద పడి మరణించింది. మరణించిన చిన్నారిని చూసి తల్లి రోధిస్తున్న తీరును చూసి పలువురు కంటితడి పెట్టించింది. ఈ ప్రమాదం చదవడానికి కారణమైన స్కూల్ యజమాన్యంపై తగు చర్యలు తీసుకోవాలని గ్రామస్తులు కోరుకుంటున్నారు.

# నేరాల నియంత్రనే లక్ష్యం

## -ఎమ్మెల్యే కందికుంట, ఎస్పీ రత్న

**కదిరి– సూర్య వాస్తవం, జూలై 31:** కదిరి పట్టణంలో నేరాల నియంత్రణ లక్ష్యంగా పోలీస్ శాఖ పనిచేస్తుందని ఎమ్మెల్యే కందికుంట వెంకటప్రసాద్ ఎస్పి విరత్న పేర్కొన్నారు.ఎమ్మెల్యే సొంత నిధుల, జీకే ఎంఎన్ కన్సెన్షన్స్ ఎండి గాలివీటి కృష్ణమోహన్ నాయుడు, ఇషియాన్ ఇన్ఫ్రాటెక్ ఆంజనేయులు దాతల సహాయంతో 43,00,000 రూ లక్షల వ్యయంతో ఏర్పాటు చేసిన సిసి కెమెరాల కమాండ్ కంట్రోల్ –మహిళా రక్షణ విభాగంను శాసనసభ్యులు కందికుంట వెంకటప్రసాద్ మరియు జిల్లా ఎస్పీ రత్న కదిరి పట్టణ పోలీస్ స్టేషన్లో గురువారం సాయంత్రం ప్రారంభించారు. ఈ కార్యక్రమంలో ఆర్డీవో వి వి ఎస్ శర్మ,డిఎస్పీ శివనారాయణ స్వామి, సీఐలు నారాయణ రెడ్డి, నాగేంద్రప్రసాద్, నిరంజన్ రెడ్డి, ఎస్సై బాబ్జాన్ మున్సిపల్ కమిషనర్ కిరణ్ కుమార్, మున్సిపల్ చైర్ పర్సన్ దిల్షాద్ ఉన్నీసా,రాష్ట్ర కార్యనిర్వహణ కార్యదర్శి పి వి పవన్ కుమార్ రెడ్డి,మాజీ శాసనసభ్యులు ఎం.ఎస్ పార్థసారథి, పట్టణ కౌన్సిలర్లు, ప్రజా ప్రతినిధులు, పోలీస్ శాఖ వారు, పెద్ద ఎత్తున కార్యక్రమంలో పాల్గొన్నారు.



# ఉద్యోగ విరమణ పొందిన వెంకటరమణకు ఘన సత్కారం



**అనంతపురం టౌన్ – సూర్య వాస్తవం, జూలై 31:** అనంతపురం ఐసిడిఎస్ ప్రాజెక్ట్ లో పనిచేసి విరమణ చేసిన బివెంకట రమణని ఉన్నతాధికారులు ఘనంగా సన్మానించారు. ఈ సందర్భంగా ఇంచార్జ్ కలెక్టర్ శివ్ నారాయణ శర్మ, ఐసిడిఎస్ ప్రాజెక్ట్ డైరెక్టర్ నాగమణి మాట్లాడుతూ.... వెంకటరమణ చేసిన సేవలు మరువలేనివని, అంకితభావంతో పని చేసి అందరి మన్నలను పొందారని, వారి శేష జీవితం సుఖమయంగా ఉండాలని కోరారు. ఈ కార్యక్రమంలో కుటుంబ సభ్యులు రాగే పరశు రాం, జయ కుమార్ ,సాయికుమార్, మహేష్, భార్గవ్ ,రమేష్, రాజేష్ మిత్రులు, సహా ఉద్యోగులు తదితరులు పాల్గొన్నారు.

# సుపరిపాలనలో తొలి అడుగు

## -రచ్చబండ కార్యక్రమంలో పాల్గొన్న కదిరి నియోజకవర్గ శాసనసభ్యులు కందికుంట వెంకటప్రసాద్



**గాండ్లపెంట-సూర్య వాస్తవం, జులై 31 :**కూటమి ప్రభుత్వ ఏడాది పాలనను పురస్కరించుకుని గాండ్లపెంట మండలం కటారుపల్లి క్రాస్ లో కదిరి శాసనసభ్యులు కందికుంట వెంకటప్రసాద్ సుపరిపాలనలో–తొలి అడుగు కార్యక్రమంలో ఇంటింటికి వెళ్లి సంక్షేమ పథకాలపై ఆరా తీశారు. ప్రతి ఇంటికి సంక్షేమ పథకాలు అందుతున్నాయని మహిళలు తెలిపారు. పలు సమస్యలు ఆయన దృష్టికి తీసుకురాగా సంబంధిత అధికారులతో మాట్లాడి వెంటనే పరిష్కరించాలని ఆదేశాలు జారీ చేశారు. అదేవిధంగా నూతన బోరు, బావి తొవ్వించి తాగునీటి సమస్యను తీరుస్తామని మహిళలకు తెలిపారు.

ఈ కార్యక్రమంలో ఎమ్మార్వో బాబురావు, ఎంపీడీవో వెంకటరమణారెడ్డి, ఆర్డబ్ల్యూ జే ఇ కిరణ్ కుమార్ రెడ్డి, వివో ఆర్ డి సునీత, పిఆర్జెఇ రెడ్డి వరప్రసాద్, కూటమి నాయకులు ఎంపీపీ సోమశేఖర్ రెడ్డి, మాజీ ఎంపీపీ గంగరాజు, మండల కన్వీనర్ కొండయ్య, సొసైటీ అధ్యక్షుడు రామానుజన్ రెడ్డి, మహిళా సభ్యురాలు పర్వీన్ భాను, సర్పంచులు శివప్ప నాయుడు, మాజీ సర్పంచ్ గుడ్ వెలుగుల ప్రసాద్, మాజీ సర్పంచ్ కాకర్ల రవీంద్రారెడ్డి, జడ్పీహెచ్ హై స్కూల్ చైర్మన్ రెడ్డప్ప నాయక్, టిడిపి నాయకులు అక్రమ భాష, దోనికొండ ఆనంద్, సికిందర్, బోర్ రవీంద్రారెడ్డి, వైస్ ప్రెసిడెంట్ లక్ష్మీనరసారెడ్డి, నరసింహులు, కేశవరెడ్డి, డీలర్ బాబు, బాబా, సికిందర్, రమణారెడ్డి, దశరథ్ రామయ్య టిడిపి కుటుంబ సభ్యులు తదితరులు పాల్గొన్నారు

# మానవత్వం పరిమళించిన వేళ ఆర్థిక సాయం చేసిన మిత్రబృందం



**ప్యాపిలి – సూర్య వాస్తవం ,జూలై 31:** పట్టణానికి చెందిన మిరపకాయల రంగనాథ్, ప్రవీణా దంపతులు కొంతకాలం క్రితం అనారోగ్య కారణాలతో మృతి చెందడంతో అనాథగా మారిన వారి కుమారుడు వినయ్ కుమార్ ఉన్నత చదువులకు ప్రస్తుతం ఇంజనీరింగ్ మొదటి సంవత్సరం చదువును కొనసాగిస్తున్నాడు ఆర్థిక పరిస్థితులు ఆటంకం కలిగిస్తుడడంతో ఆ విషయం తెలుసుకున్న ప్యాపిలి పట్టణానికి చెందిన మిత్రబృందం గరికపాటి మధు, వెంకట సత్యనారాయణ, డాక్టర్ దేవేంద్ర , వంకదారి శ్రీధర్, రామానాయుడు, గడ్డం భువనేశ్వర్ రెడ్డి, ఉపాధ్యాయుడు శ్రీధర్ రాజు, కూరగాయల హరికృష్ణ, వంకదారి ఫనిధర్, వాడురి రవి కుమార్ ,కొసల రాంబాబు తదితరులు గురువారం 50వేల రూపాయల ఆర్థిక సహాయాన్ని మిరపకాయల వినయ్ కుమార్ కి అందజేశారు. ఈ సందర్భంగా వారు మాట్లాడుతూ భవిష్యత్తులో కూడా వినయ్ కుమార్ ఉన్నత చదువులకు మేమంతా అండగా ఉంటామని హామీ ఇవ్వడం జరిగింది. అనాథగా మారిన వినయ్ కుమార్ కు ఆర్థిక సాయం చేసి, అండగా ఉంటామని భరోసా ఇచ్చిన మిత్ర బృందానికి పట్టణ ప్రజలు అభినందనలు తెలియజేశారు

# బ్రేక్స్ ఇండియా కంపెనీ సంప్‌లో పడి కార్మికుడు కార్మికుడు దుర్మరణం



**నాయుడుపేట –సూర్య వాస్తవం ,జూలై 31.:** నాయుడుపేట మండలం మేనకూరు సెజ్ లో ఉన్న బ్రేక్స్ఇండియా కంపెనీ సంప్ లో పడి ఓ కార్మికుడు దుర్మరణం పాలైన సంఘటన గురువారం చోటు చేసుకుంది. గుంటూరుకు చెందిన శ్రీరామ్( 25) బ్రేక్స్ ఇండియా కంపెనీలో ఎలక్ట్రిషన్‌గా పనిచేస్తున్నాడు.గురువారం కంపెనీలో పని చేసేందుకు వచ్చిన శ్రీరామ్ ప్రమాదవశాత్తు సంప్ లో పడిపోయాడు.సుమారు గంట తర్వాత తోటి కార్మికులు గమనించి అతనిని బయటకు తీసి నాయుడుపేట పట్టణం లోని ఓ ప్రైవేట్ ఆస్పత్రికి తరలించారు.అప్పటికే అతను మృతి చెందినట్లు వైద్యులు సూచించడంతో మృతదేహాన్ని నాయుడుపేట ప్రభుత్వ ఆసుపత్రికి తరలించారు.కాగా బ్రేక్స్ ఇండియా కంపెనీలో ప్రమాద భరితంగా ఉన్న సంప్ పై ఎలాంటి బండలు ఏర్పాటు చేయకపోవడం వల్లే విధులు నిర్వర్తించడం కోసం వచ్చిన కార్మికుడు శ్రీరామ్ ప్రమాదవశాత్తు సంప్ లో పడి మృతి చెందారని కార్మికులు అంటున్నారు.కాగా మేనకూరు సెజ్ లోని పలు పరిశ్రమల్లో ఇటీవల కాలంలో ప్రమాదవశాత్తు అనేకమంది కార్మికులు మృతి చెందుతున్నారు.పరిశ్రమల యాజమాన్యాలు భద్రతా చర్యలు చేపట్టకపోవడం వల్లే కార్మికుల ప్రాణాలు గాల్లో కలుస్తున్నాయన్న ఆరోపణలు ఉన్నాయి. ఇకనైనా సంబంధిత అధికారులు పరిశ్రమల్లో భద్రత ప్రమాణాలు పాటించే విధంగా చర్యలు తీసుకోవాల్సి ఉంది.



# నా లైఫ్ లో విలన్ అతనే

## - తేజ్ మెగా మేనల్లుడు సాయి ధరం తేజ్ లేటెస్ట్‌గా మయసభ ట్రైలర్ రిలీజ్ ఈవెంట్ లో పాల్గొన్నారు

మెగా మేనల్లుడు సాయి ధరం తేజ్ లేటెస్ట్ గా మయసభ ట్రైలర్ రిలీజ్ ఈవెంట్ లో పాల్గొన్నారు. దేవా కట్టాతో తనకు 10 ఏళ్లకు పైగా పరిచయం ఉందని. ఆయన చేసిన ఆటోనగర్ సూర్య టీజర్ చూసి ఆయనకు కాల్ చేశానని అన్నారు తేజ్. అంతేకాదు ఆయన నేను జిం చేసే టైం లో కలిసే వాళ్లమని అన్నారు తేజ్. తనతో ఏదైనా సినిమా చేయమని అడిగే వాడిని.. ఫైనల్ గా 2021 లో రిపబ్లిక్ సినిమా చేశాం. ఆ సినిమా టైం లోనే ఒక ఇన్సిడెంట్ జరిగిందని చెప్పారు సాయి ధరం తేజ్. విలన్ అంటే అది చైతన్య రావు.. ఆది పినిశెట్టితో కలిసి డాన్స్, కిక్ బాక్సింగ్ ప్రాక్టీస్ చేసే వాళ్లమని అన్నారు తేజ్. ఇక నా లైఫ్ లో ఉన్న విలన్ అంటే అది చైతన్య రావు అని అన్నారు. 30 వెడ్స్ 21 సినిమా చూసి అమ్మ పెళ్లి ప్రస్తావన తెచ్చేది. ఆ అబ్బాయి పెళ్లి చేసుకున్నాడు.. నువ్వెందుకు చేసుకోవని అంటుంది. కంగారు పడకు చేసుకుంటా అని చెప్పా అని సాయి ధరం తేజ్ అన్నారు. ఇక తనతో సినిమా చేసే టైంలోనే తన లైఫ్ లో జరిగిన ఒక ఇన్సిడెంట్ తెలిసిందే. ఆ టైం లో కూడా దేవా కట్ట తనతో ఉన్నారని తేజ్ అన్నారు. ఆది పినిశెట్టి, చైతన్య రావు లీడ్ రోల్ లో మయసభ సినిమా చేశారు దేవా కట్ట. సోనీ లివ్ లో ఆగష్టు 7న ఈ సినిమా రిలీజ్ అవుతుంది. దేవా కట్ట స్ట్రాంగ్ రైటింగ్.. ఈ సినిమా ట్రైలర్ రిలీజ్ ఈవెంట్ లో తేజ్ హంగామా చేశారు.

దేవా కట్ట స్ట్రాంగ్ రైటింగ్ ఆడియన్స్ కు నచ్చుతుంది. SSMB 29 కి కూడా దేవా కట్ట తన పెన్ పవర్ చూపిస్తున్నాడని టాక్. రాజమౌళి బాహుబలి లో కూడా దేవా కట్ట డైలాగ్స్ వాడారు. రాజమౌళి మహేష్ సినిమాలో దేవా కట్ట డైలాగ్స్ అనగానే సినిమాపై మరింత క్రేజ్ ఏర్పడుతుంది. రిపబ్లిక్ తర్వాత కాస్త గ్యాప్ తీసుకున్న దేవా కట్ట మయసభతో మళ్లీ తన సత్తా చాటనున్నారు. పొలిటికల్ బ్యాక్ డ్రాప్ మూవీగా వస్తున్న ఈ సినిమా ఏమేరకు ప్రేక్షకులను అలరిస్తుందో చూడాలి. ఇక తేజ్ సినిమాల విషయానికి వస్తే అతను ప్రస్తుతం సంబరాల యేటి గట్టు సినిమా చేస్తున్నాడు. రోహిత్ డైరెక్షన్ లో పీరియాడికల్ యాక్షన్ సినిమాగా వస్తుంది.

# 'కింగ్‌డమ్' చిత్రం.. ఇది ప్రేక్షకుల విజయం

## -సక్సెస్ ప్రెస్ మీట్ లో చిత్ర బృందం



ప్రపంచవ్యాప్తంగా ఉన్న తెలుగు ప్రేక్షకులంతా ఎంతగానో ఎదురుచూసిన 'కింగ్‌డమ్' చిత్రం నేడు థియేటర్లలో అడుగుపెట్టింది. విజయ్ దేవరకొండ కథానాయకుడిగా నటించిన ఈ చిత్రానికి గౌతమ్ తిన్ననూరి దర్శకత్వం వహించారు. సత్యదేవ్, భాగ్యశ్రీ బోర్సే ముఖ్య పాత్రలు పోషించారు. శ్రీకర స్టూడియోస్ సమర్పణలో సితార ఎంటర్‌టైన్‌మెంట్స్, ఫార్చ్యూన్ ఫోర్ సినిమాస్ పతాకాలపై సూర్యదేవర నాగ వంశీ, సాయి సౌజన్య ప్రతిష్టాత్మకంగా నిర్మించారు. రాక్ స్టార్ అనిరుధ్ రవిచందర్ సంగీతం అందించారు. భారీ అంచనాల నడుమ నేడు(జూలై 31) విడుదలైన 'కింగ్‌డమ్' చిత్రం.. మొదటి షో నుంచే పాజిటివ్ టాక్ ని సొంతం చేసుకుంది. అన్నదమ్ముల అనుబంధం నేపథ్యంలో గ్యాంగ్ స్టర్ డ్రామాగా తెరకెక్కిన 'కింగ్‌డమ్' సినిమా వెండితెరపై ఓ కొత్త అనుభూతిని కలిగిస్తోందని, విజువల్ గా అద్భుతంగా ఉందని చూసిన ప్రతి ఒక్కరూ చెబుతున్నారు. విమర్శకుల ప్రశంసలతో పాటు, ప్రేక్షకులను మెప్పు పొందుతూ.. షో షోకి వసూళ్లను పెంచుకుంటోంది. ఈ నేపథ్యంలో తాజాగా పాత్రికేయుల సమావేశం నిర్వహించిన చిత్ర బృందం, తమ ఆనందాన్ని పంచుకుంది.

ఈ సందర్భంగా కథానాయకుడు విజయ్ దేవరకొండ మాట్లాడుతూ.. "కింగ్‌డమ్ సినిమాకి వస్తున్న స్పందన పట్ల మాటల్లో చెప్పలేనంత ఆనందంగా ఉంది. యూఎస్ ప్రీమియర్ల నుంచే పాజిటివ్ టాక్ వచ్చింది. రాత్రి నుంచి ఫోన్లు వస్తూనే ఉన్నాయి. చాలా మంది ఫోన్ చేసి 'అన్నా మనం హిట్ కొట్టినం' అని ఎమోషనల్ అవుతున్నారు. మీ అందరి ప్రేమ వల్లే ఈ విజయం సాధ్యమైంది. మీడియా సపోర్ట్ కూడా మరిచిపోలేను. నా తెలుగు ప్రజలు నా వెనుక ఎంత ఉన్నారో నిన్నటి నుంచి చూస్తున్నా. అభిమానులు సినిమా కోసం ఎంతలా మొక్కుకున్నారో, ఎంతలా సెలబ్రేట్ చేస్తున్నారో చూస్తున్నా. ఆ వెంకన్న స్వామి ఆశీస్సులు, మీ ప్రేమ వల్లే ఇదంతా సాధ్యమైంది. ఈ విజయాన్ని ప్రేక్షకుల మధ్యలో సెలబ్రేట్ చేసుకోవాలని ఉంది. తెలుగు ప్రేక్షకులతో పాటు యూఎస్ ఆడియన్స్ ని కూడా త్వరలో కలుస్తాను. గురువారం విడుదలంటే నేను మొదట భయపడ్డాను. కానీ, నాగవంశీ గారు ఈ సినిమా నమ్మి గురువారం విడుదల చేశారు. ఇప్పుడు ఆయన నమ్మకం నిజమైంది. సినిమాకి నా నటనకు ఇన్ని ప్రశంసలు రావడానికి కారణం దర్శకుడు గౌతమ్. టీజర్ కి వాయిస్ ఓవర్ అందించిన ఎన్టీఆర్ అన్నకి, అభిమానులకు, తెలుగు ప్రేక్షకులకు మనస్ఫూర్తిగా కృతజ్ఞతలు." అన్నారు.

నిర్మాత సూర్యదేవర నాగ వంశీ మాట్లాడుతూ.. "మేము అనుకున్నట్టుగానే సినిమాకి మంచి స్పందన వస్తోంది. రివ్యూలు కూడా పాజిటివ్ గా వచ్చాయి. ఈ మధ్య కాలంలో సాంకేతికంగా ఇంత గొప్పగా ఉన్న సినిమా ఇదేననే మాటలు వినిపిస్తుండటం సంతోషంగా ఉంది. ఒక తెలుగు సినిమాని సాంకేతికంగా హాలీవుడ్ స్థాయిలో తీశాము. థియేటర్ కి వచ్చి సినిమా చూడండి. మీరు ఖచ్చితంగా ఎంజాయ్ చేస్తారు. విజయ్ దేవరకొండ గారి అభిమానులు కోరుకున్నట్టు ఈ సినిమాతో ఆయన హిట్ కొట్టడం చాలా ఆనందంగా ఉంది. అనిరుధ్, నవీన్ నూలి సహా అందరూ ఎంతో ఎఫర్ట్ పెట్టి సినిమా కోసం పని చేశారు. మేము మంచి కంటెంట్ ని అందించాము, దానిని ప్రేక్షకుల్లోకి తీసుకొని వెళ్ళడానికి మీడియా ఎంతో సపోర్ట్ చేసింది. సినిమా వసూళ్లు కూడా అద్భుతంగా ఉన్నాయి. మొదటి రోజే చాలా చోట్ల బిజినెస్ చేసిన దానిలో సగానికి పైగా రాబడుతోంది. మాకు మరో విజయాన్ని అందించిన ప్రేక్షకులకు కృతజ్ఞతలు." అన్నారు.

నటుడు సత్యదేవ్ మాట్లాడుతూ.. "కింగ్‌డమ్ కి వస్తున్న స్పందన పట్ల సంతోషంగా ఉంది. సినిమాపై మీరు కురిపిస్తున్న ప్రేమకు కృతజ్ఞతలు. ఈ చిత్రంతో నా సోదరుడు విజయ్ స్ట్రాంగ్ కమ్ బ్యాక్ ఇవ్వడం చాలా ఆనందాన్ని ఇచ్చింది. విజయ్ గెలిస్తే నేను గెలిచినట్లే. సొంతంగా వచ్చి ఏదో సాధించాలి అనుకునే ఎందరికో విజయ్ స్ఫూర్తి. అలాంటి విజయ్ గెలవడం ఆనందంగా ఉంది. నాగవంశీ గారు డేరింగ్ ప్రొడ్యూసర్. అందరూ భయపడే సినిమాలను రిస్క్ చేసి తీస్తారు. నాకు ఈ అవకాశం ఇచ్చిన వంశీ గారి ధన్యవాదాలు. గౌతమ్ ఈ కథ చెప్పగానే.. ఖచ్చితంగా ఈ సినిమా చేయాలి అనుకున్నాను. బ్రదర్ సెంటిమెంట్ గురించి, ఆర్టిస్ట్ ల పర్ఫామెన్స్ ల గురించి అందరూ పాజిటివ్ గా మాట్లాడుతున్నారు. వంశీ గారు అన్నట్టు.. ఈ సినిమా హాలీవుడ్ ఎక్స్ పీరియన్స్ ని ఇస్తుంది. కింగ్‌డమ్ ఇచ్చిన ఉత్సాహంతో ప్రేక్షకులకు మరిన్ని మంచి సినిమాలు అందిస్తాను." అన్నారు.

నటుడు వెంకటేష్ మాట్లాడుతూ.. "ఇది నా మొదటి సక్సెస్ ప్రెస్ మీట్. ప్రేక్షకులతో కలిసి కింగ్‌డమ్ చూశాను. ఈ సినిమాకి, ఇందులో నా పాత్రకు ప్రేక్షకుల నుంచి వచ్చిన స్పందన చాలా సంతోషాన్ని కలిగించింది. ఇది ఖచ్చితంగా థియేటర్ లో చూసి అనుభూతి చెందాల్సిన చిత్రం. అన్ని వర్గాల ప్రేక్షకులు మెచ్చే ఎలిమెంట్స్ ఇందులో ఉన్నాయి. అందరూ సినిమా చూసి ఎంజాయ్ చేయండి." అన్నారు.





# వర్షం అడ్డంకి.. - భారత్ 204/6

## - కరుణ్ నాయర్ అర్ధశతకం
## - మ్యాచ్‌కు పలుమార్లు వర్షం అంతరాయం



ఐదు మ్యాచ్‌ల ఈ సిరీస్‌లో భారత్ 1-2తో వెనుకపడి ఉన్న టీమ్‌ఇండియా ఈ మ్యాచ్‌లో గెలిస్తేనే భారత్ సిరీస్‌ను సమం చేసుకోగలుగుతుంది. తప్పక గెలవాల్సిన మ్యాచ్‌ను టీమ్‌ఇండియా బ్యాటర్లు నిరాశ పరిచారు. ఓవల్ మైదానం వేదికగా ఐదో టెస్టులో టాస్ ఓడి బ్యాటింగ్‌కు దిగిన భారత్.. తొలి రోజు ఆట ముగిసే సమయానికి 6 వికెట్ల నష్టానికి 204 పరుగులు చేసింది. మ్యాచ్‌కు పలుమార్లు వర్షం అంతరాయం కలిగించడంతో 64 ఓవర్ల ఆట సాధ్యమైంది. కరుణ్ నాయర్ (52.. 98 బంతుల్లో 7 ఫోర్లు) అర్ధశతకం, వాషింగ్టన్ సుందర్ (19 ) క్రీజులో ఉన్నారు. సాయి సుదర్శన్ (38 108 బంతుల్లో 6 ఫోర్లు) ఫర్వాలేదనిపించాడు. శుభ్‌మన్ గిల్ (21), ధ్రువ్ జురెల్ (19), కేఎల్ రాహుల్ (14), రవీంద్ర జడేజా (9), యశస్వి జైస్వాల్ (2) కూడా చెప్పుకోదగ్గ ప్రదర్శన చేయలేదు. ఇంగ్లాండ్ బౌలర్లలో గస్ అట్కిన్సన్ 2, జోష్ టంగ్ 2, క్రిస్ వోక్స్ ఒక వికెట్

# ఒలింపిక్స్ 2028లో పాక్ క్రికెట్ టీంకు ఊహించని షాక్



123 ఏళ్ల తర్వాత ఒలింపిక్స్‌లో క్రికెట్ క్రీడను చేరుస్తున్న సంగతి తెలిసిందే. లాస్ ఏంజెలెస్ వేదికగా జరిగే ఒలింపిక్స లో పాక్ క్రికెట్ జట్టుకు ఊహించని షాక్ తగలటం ఖాయమని చెబుతున్నారు. పాక్ పురుషుల జట్టుకు ఒలింపిక్స్ లో ఆడే అవకాశం ఉండకపోవటమే దీనికి కారణం. అదెలా? అంటే.. ఒలంపిక్స్ లో క్రికెట్ టీంలను క్వాలిఫై చేసేందుకు డిసైడ్ చేయాలని భావిస్తున్న నిబంధనలే దీనికి కారణమని చెప్పాలి. పాక్ జట్టు మాత్రమే కాదు క్రికెట్ అగ్రశ్రేణి జట్టుల్లో ఒకటైన న్యూజిలాండ్ కు సైతం చోటు లభించే అవకాశం ఉండదనిచెబుతున్నారు. క్రికెట్ అత్యున్నత పాలక సంస్థ అయిన ఐసీసీ (ఇంటర్నేషనల్ క్రికెట్ కౌన్సిల్) ఇటీవల సమావేశమై.. ఒలింపిక్స్ లో బరిలో ఉండే జట్లకు ఉండాల్సిన అర్హత మార్గాల్ని డిసైడ్ చేసినట్లుగా చెబుతున్నారు. ఇందులో ప్రాంతీయ అర్హతతో ఒలింపిక్స్ కు వెళ్లేలా ప్లాన్ చేసినట్లు చెబుతున్నారు. ఒలింపిక్స్ క్రీడల్లో సుదీర్ఘ విరామం తర్వాత రీఎంట్రీ ఇస్తున్న క్రికెట్ లో కేవలం ఆరు జట్లను మాత్రం అనుమతి ఇస్తారు. అంటే.. ఆరు పురుషుల జట్లు.. మరో ఆరు మహిళల జట్లు. వైరల్ వీడియో రీజినల్ పరంగా ఆసియా.. ఓషియానియా.. యూరప్.. ఆఫ్రికా ఖండాల్లో తొలి స్థానాల్లో ఉన్న జట్లను ఎంపిక చేస్తారు. అతిథ్యం ఇచ్చే దేశానికి నేరుగా చోటు కల్పిస్తారు. ప్రస్తుత ఐసీసీ ర్యాంకుల ఆధారంగా చూస్తే.. ఆసియాలో భారత్ నెంబరు వన్ స్థానంలో ఉంది. ఓషియానియా నుంచి ఆస్ట్రేలియా.. ఆఫ్రికా నుంచి దక్షిణాఫ్రికా.. యూరప్ నుంచి ఇంగ్లాండ్ లు టాప్ ర్యాంకుల్లో ఉన్నాయి. అతిథ్య జట్టు కోటాలో అమెరికాకు అర్హత లభిస్తుంది. ప్రస్తుతం టీ20 ర్యాంకింగ్స్ లో పాక్ ఎనిమిదో స్థానంలో.. శ్రీలంక ఏడో స్థానంలో ఉన్నాయి. ఓషియానియాలో రెండో స్థానంలో ఉన్న న్యూజిలాండ్ కు కూడా ఒలింపిక్స్ బెర్తు లభించదని చెబుతున్నారు. ఈ ప్రతిపాదనను ఐసీసీ బోర్డు అధికారికంగా ఆమోదించలేదు.కానీ.. దాదాపు ఇప్పటికే అనుకున్నట్లుగానే అమలు చేసే వీలుందని చెబుతున్నారు. పురుషుల అర్హత ఇప్పటికే డిసైడ్ కాగా.. మహిళలకు సంబంధించినఅర్హత జట్లను వచ్చే ఏడాదిజరిగే టీ20 ప్రపంచకప్ ద్వారా డిసైడ్ చేస్తారని చెబుతున్నారు. 2028 ఒలింపిక్స్ లో టీ20 ఫార్మాట్ లో పురుషుల.. మహిళల జట్లు బరిలోకి దిగుతాయి. 1900లో చివరిగా నిర్వహించిన క్రికెట్ పోటీల్లో బ్రిటన్ కు చెందిన డెవాన్ అండ్ సోమర్ సెట్ వండరర్స్ జట్టు విజేతగా నిలిచింది. సుదీర్ఘ విరామం తర్వాత తీసుకొస్తున్న క్రికెట్ క్రీడలో విజేతగా ఎవరు నిలుస్తారో చూడాలి.

PRINTED AND PUBLISHED OWNED BY MOGAL IRSHAD BAIG, ON BEHALF OF IRS PUBLICATIONS , 13-2-819-2 RAMBOW RESIDENCE , RTC BUS STAND ROAD, SRINIVASA NAGAR, ANANTAPURAM, ANDHRAPRADESH-515001, VIJ. ADDRESS : SHEETAL APARTMENT, TF2 DR NO : 30-2-15/IE VIJAYAWADA-10, EDITOR : M.IRSHAD BAIG, CELL : 918500425222 ( ASSOCIATE EDITOR -N.ARIF ALI )